17వ వసంతంలోకి
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 3 జూలై 2024 పేజీలు 10

## అభివృద్ధి పనులు త్వరితగతిన
# పూర్తి చేయాలి
### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ జిహెచ్ఎంసి అధికారులతో కలసి కూకట్ పల్లి హై టెన్షన్ రోడ్ వద్ద ఉన్న డ్రైనేజీ రోడ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని ఎంటమాలజి సిబ్బంది శానిటేషన్ పనులను డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో

మిగతా 2లో

## అర్హులకు
# సంక్షేమ పథకాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులకు వివిధ సంక్షేమ పథకాలు లభించేలా కృషి చేస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సీతాఫలమండి, బౌద్ధనగర్ మునిసిపల్ డివిజన్లకు చెందదిన సుమారు 155 మంది లబ్దిదారులకు షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం పద్మారావు గౌడ్ మధురానగర్ కమ్యూనిటీ హాల్‌లో అధికారులు, కార్పొరేటర్‌లు, వివిధ పార్టీల నేతలతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్దిదారులకు వీలైనంత తొందరగా వారికి లభించాల్సిన ప్రయోజనాలు అందించేలా అధికార యంత్రాంగం ఏర్పాట్లు జరపాలని పద్మారావు గౌడ్ సూచించారు. కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, మారేడుపల్లి తాసిల్దార్ అశోక్, ముషీరాబాద్ తాసిల్దార్ గోవర్ధన్, నాయకులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి నివారణపై
# అవగాహన కల్పించాలి
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు,డెంగ్యూ,మలేరియా వ్యాధులు ప్రజలే అవకాశం ఉన్నందున,వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన దోమల నియంత్రణ,దోమలవల్ల సంక్రమించే వ్యాధుల నియంత్రణపై నిర్వహించిన డి.సి.సి. సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా,విష జ్వరాలు ప్రబలకుండ వ్యాధుల నివారణపై బల్దియా,వైద్య ఆరోగ్య శాఖ నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టిని పెట్టి,ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. డెంగ్యూ వ్యాధి రాకుండా ఉండేందుకు అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సౌకర్యాలు టెస్టింగ్ కిట్స్ అందుబాటులో

మిగతా 2లో

# డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి :** ఉంచుకోవాలని ఆయన సూచించారు. గత ఐదు సంవత్సరాల్లో ఏ ఏ ప్రాంతాల్లో ఏక్కువ డైంజర్ కేసులు నమోదు అవుతున్నాయో చూసుకుని,వార్డుల వారిగా,సర్కిల్ వారిగా,యు.పి.హెచ్.సి.వారిగా 2019 సంవత్సరం నుంచి 2024వరకు ఐదు సంవత్సరాల డాటా తీసుకుని ఆ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్దను కనబర్చాలన్నారు. ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ గురుకుల,రెసిడెన్షియల్ వసతి గృహాల్లో,పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా, సానిటేషన్ బాగుండేలా వసతి గృహాల సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత,నీరు నిల్వ ఉండకుండా ,డెంగ్యూ వ్యాధి రాకుండా ఉండేలా విద్యార్థులకు తగిన అవగాహన కల్పించాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని,దీనివల్ల దోమల లార్వా అరికట్ట వచ్చని,ఆగస్టు,సెప్టెంబరు నెలల్లో డెంగ్యూ కేసులు ఏక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున ఇప్పటినుంచే ప్రత్యేక కార్యచరణతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పట్టణ ఆరోగ్య కేంద్రం,బస్తీ దవాఖానాల్లో అన్ని రకాల మందులుకూడా అందుబాటులో ఉచుకోవాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,సూపర్‌వైజర్లు, సిబ్బంది, వైద్యులు, ప్రివెన్షన్ సర్వే, టెస్టింగ్ ట్రీట్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చిన పెషంట్‌లకు ఏవరికైనా డెంగ్యూ పాజిటివ వస్తే తప్పకుండా వ్యాధి నిర్ధారణ చేసి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగాని, మలేరియా అధికారికిగాని తెలియజేయాలని, లేనిపక్షంలో క్లినికల్ ఏస్టాబ్లిష్‌మెంట్ యాక్టు ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. డయాగ్నోస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌లకు వైద్య పరీక్షలకు వచ్చే వారి చిరునామా,మొబైల్ ఫోన్ నెంబర్లు తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి,జి.హెచ్.ఎం.సి. చీఫ్ మెడికల్ ఆఫీసర్ రాంబాబు, చీఫ్ ఏంటామాలజిస్ట్,డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డా. హర్ష, ఇన్‌ఛార్జీ డి.ఎం.ఓ. నిరంజన్, జిల్లా అధికారులు యాదయ్య, కోటాజీ ఇలియాస్ అహ్మద్,జి. ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే " సమస్యలపై శంఖారావం "

### మాగంటి గోపీనాథ్




ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. నియోజకవర్గం ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలకు పరిష్కారం లభించాలన్న తలంపుతోనే సమస్యలపై శంఖారావం కార్యక్రమం నిర్వహిస్తునట్లు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్యులు మాగంటి గోపీనాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్‌నగర్‌లోని షంషీర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన సమస్యలపై శంఖారావం కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తమతమ సమస్యలను తెలియజేస్తు వినతి పత్రాలను అందజేశారు. అందుకున్న ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందజేసి సాధ్యమైనంత త్వరలో సమస్యలను పరిష్కరించాలని మాగంటి గోపీనాథ్ అధికారులకు సూచించారు. అనంతరం మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ త్రాగు నీరు సరఫరా అవుతున్న సమయాల మార్పు అలాగే రోడ్లు, కొత్త రేషన్ కార్డు, పింఛన్లపై అధిక సంఖ్యలో ప్రజలు ఫిర్యాదులు అందజేశారు. వారి సమస్యల పరిష్కారానికి త్వరలో సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ 19 డిప్యూటీ కమీషనర్ ఎస్లావత్ నాయక్, వాటర్ వర్క్స్ డీజీఎం వాహబ్, సివిల్ సప్లై ఏఎస్ఓ సరస్వతి, జీహెచ్ఎంసీ ఈఈ రాజ్‌కుమార్, బాలానగర్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు గిరిధర్ రావు, బాలరాజు, విద్యూత్ శాఖ అధికారి ప్రేంకుమార్, పలు శాఖల అధికారులు విజయ్‌కుమార్, శ్రీనివాస్, కిరణ్, బీఆర్ఎస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్, నేతలు జావిద్, రసూల్, ఆజం, అజర్, తరుణ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

:పలు కాలనీల నుండి కాలనీ అసోసియేషన్ల అధ్యక్షులు స్థానిక ప్రజలు ఫిర్యాదులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ లోని చెరువులలో గుర్రపు డెక్క ఎక్కువగా ఉండటం వల్ల దోమల సమస్య ఎక్కువ అవుతుందని అన్నారు. అదేవిధంగా ఎంటమాలజీ విభాగంలో ఎక్కువ సిబ్బంది హాజరవుతూనట్లు చూపెడుతూ పనులు చేయడంలో తక్కువ సిబ్బంది హాజరవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని ఏదో ఒక రోజు తనిఖీలు చేసి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు రానున్న ఆషాడ బోనాలను దృష్టిలో ఉంచుకొని దేవాలయాల వద్ద డ్రైనేజీ పనులను రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. సమస్యలు ఎన్ని ఉన్న వాటికి కావలసిన నిధుల కోసం ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వాటికి కావలసిన నిధులను జిల్లా మంత్రులను కలిసి తీసుకొస్తామని ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో జిహెచ్ఎంసి అధికారులు వాటర్ వర్క్ అధికారులు , ఎలక్ట్రికల్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

### కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా చేపట్టే అభివృాఎద్ధి పనులలో నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 18 వ దివిజన్ లో సీసీ రోడ్ పనులను కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృాఎద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రజలు కూడా సహకరించి అభివృాఎద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు.

# హైదరాబాద్ విమానాశ్రయంలో అదనపు బ్యాగేజీ సేవలను ప్రారంభించిన అవాన్






హైదరాబాద్, మేజర్‌న్యూస్: అవాన్ ఇండియా గ్రూప్‌లో భాగమైన, ఎక్స్‌ప్రెస్ బ్యాగేజీ సేవలలో అగ్ర గామిగా ఉన్న అవాన్ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తన కార్యకలాపాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశ టెక్ సిటీగా పిలువబడే హైదరాబాద్ మా హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఎందుకంటే 2019లో మా ప్రయాణం ఇక్కడే ప్రారంభమైంది. ఆనాటి నుంచి మేం సౌకర్యవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన మరియు కస్టమర్-స్నేహపూర్వక బ్యాగేజ్ ప్యాకేజ్ డెలివరీ సేవలని అందించే భారతదేశ ప్రముఖ సంస్థగా ఎదిగాం. జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తింపు పొందాం. గతి వంటి లాజిస్టిక్స్, ఎక్స్‌ప్రెస్ కార్గో బ్రాండ్లకు మార్గదర్శకత్వం వహించిన హైదరాబాద్, మా నివాసంగా మారింది. అది అవాన్ ఇండి యాకు ప్రధాన కార్యాలయంగా కూడా పనిచేస్తోంది అని అవాన్ వ్యవస్థాపకులు, సీఈఓ మీరా సింగ్ అన్నారు. ఎక్స్‌ప్రెస్ బ్యాగేజ్ ప్యాకేజ్ కి మార్గదర్శక అంతర్జాతీయ పరిష్కారంగా అవాన్ నిలుస్తుంది. అసమానమైన సౌల భ్యం మరియు అసాధారణమైన కస్టమర్ కేర్ ద్వారా ఇది ఇతర సంస్థలకు విభిన్నంగా ఉంటుంది. ఈ వినూత్న సేవ ఒక క్లిష్ట సమస్యను పరిష్కరిస్తుంది. ముఖ్యంగా తక్కువ వ్యయాలను చూసుకునే ప్రయాణికులు, పిల్లలతో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్లు, వికలాంగ ప్రయాణీకులకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఎయిర్‌లైన్స్‌తో పోలిస్తే అవాన్ బ్యాగేజీ సేవలను చాలా తక్కువ ధరకే అందిస్తోంది. కిలోకు కేవలం రూ.89 మాత్రమే. ఎయిర్‌లైన్స్ ఎక్స్‌ప్రెస్ బ్యాగేజ్ కోసం కిలోకు రూ. 500 వసూలు చేస్తుంటాయి. అంతేకాకుండా, అవాన్ వినియోగదారులకు సౌలభ్యం, సౌకర్యాన్ని అందించేలా రెండు రవాణా ఎంపికలను అందిస్తుంది: విమాన రవా ణా, ఉపరితల రవాణా. వృద్ధి చెందుతున్న క్రమంలో అవాన్ తన ఉనికిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రధాన విమానాశ్రయాలకు విస్తరిం చాలని లక్ష్యంగా పెట్టుకుంది. కస్టమర్ సౌలభ్యానికి ప్రాధాన్యతనిస్తూ అసాధారణమైన సేవలను అందించడంలో తన నిబద్ధత పట్ల సంస్థ స్థిరంగా ఉంది. నిరంతర ఆవిష్కరణలు, కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలపై దృష్టి సారించి, భారత్‌లో, ప్రపంచవ్యాప్తంగా రిటైల్ ప్యాకేజీ, బ్యాగేజ్ లాజిస్టిక్స్ ప్రమాణాలను పునర్నిర్వచించడమే సంస్థ లక్ష్యం. **అవాన్ గురించి:** భారతదేశం అంతటా కస్టమర్లకు వినూత్నమైన ఎక్స్‌ప్రెస్ బ్యాగేజ్ సొల్యూషన్లను అందించే లాజిస్టిక్స్ రంగంలో అవాన్ ఒక సంచలనం కలిగించింది. ప్రయాణీకులకు ఇబ్బంది కలిగిస్తున్న ఒక అంశాన్ని పరిష్కరించడానికి మరియు విమాన ప్రయాణ సౌలభ్యం, భద్రతను పెంచే లక్ష్యంతో కంపెనీ స్థాపించబడింది. లాజిస్టిక్స్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌లో అనుభవజ్ఞులైన అంకితభావం కలిగిన బృందంతో, అవాన్ భారతదేశం అంతటా డోర్-టు-డోర్ పికప్, డెలివరీ సేవలను అందిస్తుంది. ఇది 25,000 పిన్ కోడ్లను అందిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 190 కంటే ఎక్కువ దేశాలకు రవాణా చేస్తోంది. సంస్థ దిల్లీ, హైదరాబాద్, జైపూర్, అహ్మదాబాద్, గువాహటి, లఖ్‌నవూ వంటి ప్రధాన విమానాశ్రయాల నుండి ప్రయాణీకులకు తన సేవలను సులభంగా యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తోంది. బ్యాగేజీ పరిమితులను తొలగించడం ద్వారా మరియు చెక్-ఇన్ కౌంటర్ల వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించడం ద్వారా, అవాన్ ఎక్స్‌ప్రెస్ బ్యాగేజీ పరిశ్రమను పునర్నిర్వచించడాన్ని కొనసాగిస్తుంది, అవాంతరాలు లేని ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది.మా భాగస్వాములు జీఎంఆర్, అదానీ ఎయిర్‌పోర్ట్స్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్, మేక్ మై ట్రిప్, ఎన్కామ్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్.

# ఆటో మెకానిక్‌ల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

- 9 నెలల్లో 20 భారతీయ నగరాల్లో నిర్వహణ - మోతుల్ దక్షిణాసియా సీఈవో నాగేంద్ర పాయ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆటో మెకానిక్‌లు, వాళ్ల కుటుంబాల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మోతుల్ ఇండియా, దక్షిణాసియా సీఈవో నాగేంద్ర పాయ్ తెలిపారు. మోతుల్ ఇండియా ఆధ్వర్యంలో స్మైల్ ఫౌండేషన్ సహకారంతో ఆటో మెకానిక్‌లు, వాళ్ల కుటుంబాల కోసం హైదరాబాద్‌లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీమియం, అధిక పనితీరు గల ఇంజన్, ఇండస్ట్రియల్ లూబ్రికెంట్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మోతుల్ ఇండియా 'మోతుల్ సెహత్ కి సమృద్ధి' తన సీఎస్ఆర్ చొరవలో భాగంగా ఈ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆటో మెకానిక్‌లు, వాళ్ల కుటుంబాలు, ఇతర కమ్యూనిటీ సభ్యులకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ అందించాలన్న లక్ష్యంతో చేపట్టామన్నారు. భారతదేశంలోని 20 నగరాల్లో నిర్వహించనున్న ఆరోగ్య శిబిరాల్లో ఇది మొదటిదన్నారు. పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, అస్సాం, ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ లోని కీలక ప్రాంతాలను కవర్ చేస్తూ జూన్ 2024 నుంచి మార్చి 2025 వరకు ఇది కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ఒత్తిడిని తగ్గించడంతో పాటు వైద్య సంరక్షణ పరిమితంగా ఉన్న కమ్యూనిటీలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. రాబోయే 9 నెలల్లో 80 ఆరోగ్య శిబిరాల ద్వారా సుమారు 16 వేల మంది లబ్ధిదారులకు సమగ్ర వైద్య సహాయం అందజేయనున్నామని తెలిపారు. డోర్‌స్టెప్ హెల్త్‌కేర్ సేవలను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. కమ్యూనిటీ సభ్యులలో ఆరోగ్యకర జీవనాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆటో పరిశ్రమకు వెన్నెముకగా ఉన్న సమాజంలో ఆరోగ్య సంరక్షణ పెంపొందించాలని భావిస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా స్మైల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ బాలి మాట్లాడుతూ సానుకూల మార్పు సృష్టించడానికి భాగస్వామ్యాల శక్తిని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఆటో మొబైల్ పరిశ్రమలోని ముఖ్యమైన సభ్యులకు చేరుకుంటున్నామని పేర్కొన్నారు. ఆటో మెకానిక్స్, వాళ్ల కుటుంబాలు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు పొందుతారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా అర్హత కలిగిన వైద్య, పారామెడికల్ సిబ్బందిని గుర్తించడం, నియమించడం, స్థానిక డీలర్లు, రిటైలర్లు, సేల్స్ టీమ్‌ల మద్దతుతో సమీకరించనున్నామని తెలిపారు. రెఫరల్ సేవలను అందిస్తుందన్నారు. ప్రథమ చికిత్స, వస్తు సామగ్రిని పంపిణీ చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ విజయాన్ని నిర్ధారించడానికి క్రమం తప్పకుండా పర్యవేక్షణ, నివేదికలను నిర్వహిస్తుందని తెలిపారు. మోతుల్ ఇండియా గురించి మోతుల్ ఇండియా ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ లూబ్రికెంట్ల ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగి ఉంది. సింథటిక్ లూబ్రికెంట్ల రంగంలో అగ్రగామిగా గుర్తించబడినది. ప్రీమియం, నాణ్యమైన ఇంజిన్ ఆయిల్‌కు ప్రసిద్ధి చెందింది. 170 ఏళ్లుగా ఉన్న పురాతన బ్రాండ్ ఇది. భారతదేశంలోని అనేక ప్రసిద్ధ గ్లోబల్ ఒరిజినల్ పరికరాల తయారీదారులతో (ఓఈఎంలు) బలమైన సహకారాన్ని ఏర్పరచుకుంది. మోతుల్ గ్లోబల్ మోటార్ స్పోర్ట్స్ ప్రపంచంలో ఇష్టపడే భాగస్వామిగా గుర్తించబడింది. మోటోజీపీ, 24 అవర్స్ ఆఫ్ లే మాన్స్, డాకర్ ర్యాలీ మొదలైన రేసుల్లో ఉన్న జట్లకు మద్దతు ఇస్తుంది. స్మైల్ ఫౌండేషన్ గురించి స్మైల్ ఫౌండేషన్ అనేది 27 రాష్ట్రాల్లోని రెండు వేల గ్రామాలు, కమ్యూనిటీలలో విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మహిళా సాధికారతపై 400 పైగా సంక్షేమ ప్రాజెక్టుల ద్వారా ప్రతి సంవత్సరం 1.5 మిలియన్ల మంది పిల్లలు, వాళ్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే ఒక భారతీయ అభివృద్ధి సంస్థ.

## దావణగిరే షుగర్ కంపెనీ లిమిటెడ్ రానున్న సంవత్సరంలో ప్రతిష్ఠాత్మకమైన ఇథనాల్ ఉత్పత్తి కోసం ప్రత్యేక ప్రణాళిక

సోమాజిగూడ/మేజర్ న్యూస్: 2024-2025 ఆర్థిక సంవత్సరంలో, 2024 అక్టోబర్‌లో క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు ప్రధానంగా మొక్కజొన్న మరియు ఇతర దెబ్బ తిన్న ధాన్యాల నుండి ఇథనాల్‌ను ఉత్పత్తి చేయాలని దావణగెరె షుగర్ కంపెనీ లిమిటెడ్ ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేసింది . దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి మొక్కజొన్న. ప్రభుత్వ విధానం ప్రస్తుతం మొక్కజొన్న నుండి ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది మరియు రైతుల నుండి మొక్కజొన్నను సేకరించి, ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెర కర్మాగారాలకు సరఫరా చేయడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ కోఆర్డినేటింగ్ ఏజెన్సీ ని స్థాపించే ప్రక్రియలో ఉందనీ వెల్లడించింది. ఈ చొరవ నిరంతర, సంవత్సరం పొడవునా కార్యకలాపాల కోసం తగినంత మొక్కజొన్న సరఫరాను నిర్ధారించడం ద్వారా మా ఫ్యాక్టరీకి మరియు ఇతరులకు ప్రయోజనం చేకూరుస్తుందనీ పేర్కొన్నారు.ధాన్యం నుండి ఇథనాల్ ఉత్పత్తిని అనుమతించే ప్రభుత్వ విధానాల నుండి చక్కెర మరియు ఇథనాల్ పరిశ్రమ స్థిరంగా ప్రయోజనం పొందుతోంది. జాతీయ వార్తల నివేదికల ఆధారంగా, గతంలో %ఖీ% 2023-2024లో, దేశంలో ఉత్పత్తి చేయబడిన ఇథనాల్‌లో దాదాపు 37% ధాన్యం నుండి ఉత్పత్తి చేయబడింది. అయితే, 2024-2025లో, ధాన్యం-ఆధారిత ఇథనాల్ దేశంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం ఇథనాల్‌లో సుమారు 51%కి దోహదపడింది.

అదనంగా, మా కంపెనీ అధిక చెరకు దిగుబడిని పొందేందుకు మరియు వారి వాణిజ్య ప్రయోజనాలను పెంపొందించడంలో వారికి సహాయపడేందుకు రాయితీ ధరలకు చెరకు విత్తనాలు మరియు ఇతర ఇన్‌పుట్‌లను అందించడం ద్వారా చుట్టుపక్కల గ్రామ రైతులతో వ్యూహాత్మకంగా భాగస్వామ్యం కలిగి ఉంది. రైతులను మరింత ఆదుకునేందుకు ప్లాంటేషన్ సబ్సిడీలను అందించే ప్రక్రియను కంపెనీ ప్రారంభించింది. రాబోయే సీజన్‌లో సుమారు 15000 ఎకరాల్లో చెరకు సాగును సాధించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందనీ వెల్లడించింది.

## రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ యూ కే ఆధారిత ఆస్టర్ బయోటెక్ లిమిటెడ్ నుండి బ్యాగ్‌ల సరఫరా ఒప్పందం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఏ .పి. ఐ ఇంటర్మీడియట్‌లు (కే.ఎస్.ఎం లు మరియు సి.అర్.ఎం లు) మరియు ఏ .పి.ఐ ట్రేడింగ్‌కు అవసరమైన అనేక ఇతర ముడిపదార్ధాల వ్యాపారంలో నిమగ్నమై ఉన్న రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్, ఔషధ పంపిణీ సంస్థ అయిన ఆస్టర్ బయోటెక్ లిమిటెడ్ నుండి బహుళ-సంవత్సరాల సరఫరా ఒప్పందాన్ని పొందింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో. కాంట్రాక్ట్‌లో వివిధ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (%ూా×%లు), ఇంటర్మీడియట్‌లు మరియు స్పెషాలిటీ కెమికల్స్ సరఫరా ఉంటుంది. జూలై 2024 మరియు జూన్ 2025 మధ్య షెడ్యూల్ చేయబడిన సామాగ్రి విలువ నూట డెబ్బై ఐదు కోట్ల రూపాయలనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.అంతకుముందు, కంపెనీ షేర్ల బోనస్ ఇష్యూకి రికార్డు తేదీని 06 జూలై 2024గా సెట్ చేసి, సభ్యులు మరియు సంబంధిత అధికారుల ఆమోదానికి లోబడి, ఈ ప్రయోజనం కోసం నిర్ణయించిన రికార్డ్ తేదీ నాటికి నిర్వహించబడిన ప్రతి 1 ఈక్విటీ షేర్‌కు 3 ఈక్విటీ షేర్ల బోనస్ ఇష్యూని బోర్డు ఇటీవల ఆమోదించింది మరియు సిఫార్సు చేసిందనీ సంస్థ తెలిపింది.

## జీవితరహాస్యాల్ని బహిర్గతం చేస్తున్నతాత్వికత మనసచెన్నప్ప కవిత్వం!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 60కవితల పుస్తకం డా.మసన చెన్నప్ప కవిత్వం నా చూపు దేశం వైపు. ఇది 51వ పుస్తకం.ఈశ్వరస్తుతి చిరుపుస్తకం ఇది 52వ పుస్తకం. 109పేజీల పుస్తకం ఇది.ఆది దేవుని తెలియలేరా? ఆత్మలో దర్శించలేరా?-అని ఈ ఆచార్యుడు ప్రశ్నిస్తున్నాడు(పేజీ109).నా కంతరాలు లేవు ఆడంబరాలు లేవు నేను బావినౌతాను,చెరువు నౌతాను నదినౌతాను జలపాతాన్నౌతాను(పే90)అంటూ వానపై ఈ కవి సంబరమవుతాడు. ఆయన సంకల్పాలు సత్యం, శివం ,సుందరం-అంటూ దైవరహాస్యాల్ని ఈ కవి సులభశైలిలో చెప్పాడు(పే80).నేను చిగుళ్లను ప్రేమించాను అది పూలవుతాయనుకోలేదు -అంటూ సౌందర్యరహాస్యాన్ని,జీవితవికాసాన్ని తెల్పుతున్నాడు కవి మసన(పే63).ప్రకృతి తననెవరేమన్నా పట్టించుకోదు .పంచభూతాత్మక ప్రపంచమవుతుంది.మరి మనిషి..అని ప్రశ్నిస్తున్నాడు కవి .ఎంత ఎత్తుఎదిగినా ఒదిగి ఉండాలనే తాత్వికతను కవి బహిర్గతపరుస్తున్నాడు (పే31).ఓ జననీ నా దేశమా, నా వేద సందేశమా అంటూ కవి భారతీయ తాత్విక సందే శాన్నిస్తున్నాడు(పే4)..కవి హృదయవిశాలతను,రుషితనంతో జీవితాన్ని వర్ణిస్తున్న తీరు మనసు పొరల్ని చెరిపేసి ఆనందాన్ని జీవితాన్ని ఎరుకపరుస్తుందనడంలో సందేహం లేదు!

# వ్యవసాయంలో 'నిశ్శబ్ద విప్లవం'

- రాశి మిత్ర సహకారంతో ఆధునిక పద్ధతులు
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సమూల మార్పులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : వ్యవసాయంలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకుంది. సంప్రదాయ వ్యవసాయంలోని సంక్లిష్టతలకు ఇది స్వస్తి పలికేలా చేసింది. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు వెళ్లేలా చేసింది. దీంతో రైతులు అధిక దిగుబడులు సాధించారు. రాశి మిత్ర సమిష్టి ప్రయత్నాలు సమాజాన్ని సుసంపన్నం చేయడానికి ఎంతగానో తోడ్పడ్డాయి. రాశి మిత్ర ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా రాశి సీడ్స్ కాటన్ బిజినెస్ మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణరావు హెచ్‌జీ మాట్లాడుతూ అశోక్ వంటి రైతుల సానుకూల అభిప్రాయాలను గుర్తించామన్నారు. రాశి మిత్రలో నమోదు చేసుకున్న రైతుల వ్యవసాయ నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా పర్యావరణ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తున్నామని తెలిపారు. ఇది ఒక మంచి కోసం రైతులు తమ అభిప్రాయాలు పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. అశోక్ లాంటి రైతులను అంబాసిడర్‌లుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ రాయబారులు విజయ గాథల ద్వారా తోటి రైతులతో అనుభవాలను పంచుకుంటారని తెలిపారు. తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రైతు అశోక్ మాట్లాడుతూ పదేళ్ల రాశి మిత్ర మద్దతుతో ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించానని తెలిపారు. అనూహ్య దిగుబడులు సాధించానని పేర్కొన్నారు. అస్థిర వాతావరణ, శాశ్వత సవాళ్లతో ఎదురు నిలవడంతో ఈ విజయాలు సాధ్యమయ్యాయని చెప్పారు.తెలంగాణాలోని తలమడుగుకు చెందిన ఎన్ పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ పంట దిగుబడి, లాభాలు అర్జించే రకాలకు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. రాశి మిత్ర ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. తెలంగాణాలోని వరంగల్‌లోని ఖాదర్‌పేటకు చెందిన కే అనిల్ కుమార్ మాట్లాడుతూ రాశి మిత్రతో ఉన్న అనుబంధం కేవలం టైటిల్‌గా కాకుండా గౌరవ బ్యాడ్జ్‌గా భావించానన్నారు. రాశితో మిత్రత్వం వ్యవసాయ పద్ధతులను ఉన్నతీకరించిందన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మంలోని ముటాపురానికి చెందిన వీ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాశి మిత్ర మార్గదర్శకత్వం ఖర్చులను గణనీయంగా తగ్గించిందన్నారు. మెరుగైన రాబడి సాధ్యమైందన్నారు.

IN THE COURT OF THE HON'BLE MACT CUM XI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGES CUM XI ADDL METRO POLITION SESSION JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B. NAGAR.
O.P.NO. 69 of 2021
Between:
K. Naresh ...Petitioner
And
Kandula Bala Raju and others ...Respondents
To,
R3
R3. Chiluveri Sagar S/o. Lingaiah, Age: Major, Occ: Rider of Motor Cycle bearing No. TS 05 EZ 8658, R/o. H. No. 2-1-2, Mahalaxmi Nagar, Saheb Nagar, Ranga Reddy District .

Whereas the above named petitioner filed the above O.P. for seeking Compensation U/s. 166 of MV ACT against You and others regarding he sustained injuries in a road accident and the matter is pending before this Hon'ble court and posted for appearance and counter, if any. Hence you are hereby required to appear before this Hon'ble Court on 15-07-2024 at 10.30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M. SRAVANTHI
Advocate ft Plot No. 41&42, Road No. 4, Shiridi Sai Nagar
Hasthinapuram, Hyderabad

IN THE COURT OF HON'BLE MACT CUM V ADDL DIST JUDGE R.R.DIST: AT :L.B.NAGAR
0.P.NO. 470 OF 2018
Between
Smt. K,Satyamma ...Petitioner
AND
V.Sridhar and another ...Respondents
To,
V.Sridhar S/o. V.Buchaiah, Aged about : 28 years, Occ: Owner Cum Driver of Vehicle, No. TS 08 FG 2220, R/o.32-136, HAL Colony, Gajularama ram, Quthbullapur Mandal, R.R. District
( Respondent-No.1 )

Whereas, Smt. K,Satyamma, have instituted the above claim against you for compensation. You are hereby summoned to appear before this Hon'ble Court by person or through an Advocate on Dated: 19-07-2024 at 10.30 A.m. to answer the same, failing which the case will be disposed off ex parte.

( BY THE ORDER OF THE HON'BLE COURT )
M.GOVERDHAN RAO,
P. SANGAMESHWAR,
Advocates
106, B-Block. Prajay Alkapuri Apartment, Green Hills Colony. R R Dist

# జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డిని మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ డివిజన్ లో నెలకొన్న సమస్యలను, చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనులకు సహకరించి, పెండింగ్ లో అభివృాఎద్ధి పనులను వెంటనే చేపట్టాలని జెడ్ సి ని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కోరారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృాఎద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని, అభివృాఎద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని తెలిపామన్నారు. అభివృాఎద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృాఎషి చేయాలని జోనల్ కమిషనర్ కు తెలియజేసినట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు ఈ మేరకు జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరతగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ రాగం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పాటుగా మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కృాష్ణారెడ్డి ఉన్నారు.

# అసంపూర్ణంగా ఉన్న రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి

## బిజెపి, ఓబిసి, మోర్చా ఆధ్వర్యంలో ఆల్వాల్ డీ. సి. కీ వినతిపత్రం అందజేత

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, మచ్చ బొల్లారం డివిజన్ అంజనపురి కాలనీ, సెలెక్ట్ టాకీస్ వెనుక భాగం కాలనీ, కౌకూరు భరత్ నగర్ కాలనీల లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేయించి వాహనదారులకు గాని ప్రజలకు గాని ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉన్నదని అసంపూర్ణంగా మిగిలిన రోడ్లను తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలంగాణ ఓ బి సి మోర్చా ప్రచార కార్యదర్శి మొయి సుజాత ఆధ్వర్యంలో, డిప్యూటీ కమిషనర్ అల్వాల్ శ్రీని గారు శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దండుగుల వెంకటేష్, మల్లికార్జున యాదవ్, ఆనంద్ ,యుగంధర్, ప్రదీప్, సాయి అజిత్ ,రమేష్ ,శేఖర్, మల్లేష్, జస్వంత్ యాదవ్, పద్మిని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

- హంగు ఆర్భాటం, ప్రచార పర్వం లేకుండా బసవరాజు సేవా కార్యక్రమాలు హర్షణీయం
- పెద్దలు, సామాజిక సేవకులు బసవరాజు శ్రీనివాస్ సేవలు యువతకు ఆదర్శనీయం
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు ఆరాటపడతారు కానీ ఆచరణలో మాత్రం కొందరే ముందుకు వస్తారు అలాంటి వారిలో సామాజిక సేవకులు, పెద్దలు బసవరాజు శ్రీనివాస్ ఒకరని, హంగు ఆర్భాటం, ప్రచారార్భాటం లేకుండా తన వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక వేత్త బసవరాజు శ్రీనివాస్ సేవలు యువతకు ఆదర్శనీయం అని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ అన్నారు. చేస్తున్న సేవ మరొకరికి చెప్పుకోకుండా నిస్వార్ధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భారత సేవ సహకార ఫోరం సంస్థ (బిఎస్‌ఎస్‌ఎఫ్ ) వ్యవస్థాపకులు బసవరాజ్ శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె.సంజయ్‌కుమార్ మంగళవారం బసవరాజ్ శ్రీనివాస్‌ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ హితం కోరుతు ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపే విధంగా తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు ఎందరికో ఆదర్శంగా నిలుస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా పెద్దలు శ్రీనివాస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తి నివ్వాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. పలు పార్టీలలో మంచి నాయకుడిగా ఎదిగి ప్రజా సేవా కార్యక్రమాలకు రాజకీయమే అవసరం లేదు తన వంతుగా వ్యక్తిగతంగా పేదలు, వృద్ధులు, అనాధలకు సహకారం అందిస్తాననే సంకల్పంతో ముందుకు సాగుతున్న పెద్దలు బసవరాజ్ శ్రీనివాస్ కు భగవంతుడు మంచి ఆరోగ్యం అందించాలని తద్వారా ప్రజలకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేయాలని సంజయ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ డిఎన్ఏలోనే హిందూ వ్యతిరేకత : విహెచ్‌పి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎజెండా లో హిందూ వ్యతిరేకత దాగి ఉందని.. దానిని ఆ పార్టీ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బయటపెట్టారని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఆరోపించారు. హిందువులంతా దేశద్రోహులని, విధ్వంసకరులని, రకరకాలుగా మాట్లాడటం హిందూత్వం పై రాహుల్ గాంధీకి ఉన్న అభిప్రాయాన్ని బయటపెడుతుందన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం బాలస్వామి పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏ లోనే హిందూ వ్యతిరేకత దాగి ఉందన్నారు. సెక్యులరిజం పేరుతో హిందుత్వాన్ని అణచివేయాలనే బలమైన కోరిక కాంగ్రెస్ పార్టీది అని ఆరోపించారు. అయోధ్య రామ మందిరాన్ని ఓర్చుకోలేని కాంగ్రెస్ పార్టీ రామ మందిర ప్రారంభోత్సవాన్ని కూడా బహిష్కరించిందని గుర్తు చేశారు. హిందువులను ఉగ్రవాదు లుగా పేర్కొంటూ.. హిందువులను అంతం చేయాలని టెర్రరిస్టు లతో స్నేహం చేసే మనస్తత్వం కాంగ్రెస్ నేతలది అని అన్నారు. రాజకీయాలలోకి హిందుత్వాన్ని లాగి హిందూ ధర్మాన్ని పలుచన చేయవద్దు అని రాహుల్ గాంధీకి సూచించారు. చెట్టును, పుట్టను, మట్టిని, ప్రకృాఎతిని, సమస్త జీవరాశిని ప్రేమించి అక్కున చేర్చే మనస్తత్వం హిందూ ధర్మానిదని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదులను, జాతి విద్రోహశక్తులను, మతమార్పిడి మాఫియాను పెంచి పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. శాంతియుత జీవనంతో తోటి వారిని అక్కున చేర్చే హైందవత్వాన్ని విమర్శించిన రాహుల్ గాంధీ వెంటనే సమస్త హైందవ జాతికి క్షమాపణ చెప్పాలని విశ్వహిందూ పరిషత్ నేత డిమాండ్ చేశారు. ఎన్నికలలో కేవలం 100 సీట్లు రాగానే హిందుత్వంపై విషం కక్కడం మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీ ..రేపు అధికారంలోకి రాగానే హిందుత్వం అంతం కోసం తీవ్రంగా కృాఎషి చేయడానికి ఇప్పటినుంచి సంకేతాలు ఇస్తున్నట్లు అర్థమవుతుందని అనుమానం వ్యక్తం చేశారు. హిందూ సమాజమంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.



# ప్రపంచవ్యాప్త విస్తరణ

## టైడీ కొనుగోలును ప్రకటించిన ఫెనోమ్




మాదాపూర్,మేజర్ న్యూస్ : ఉద్యోగులకు హైర్ నుండి రిటైర్ వరకు అసాధారణమైన ప్రీ-బోర్డింగ్ మరియు ఆన్బోర్డింగ్ అనుభవాలను అందించడంపై దృాఎష్టి సారించిన మానవ వనరుల సాంకేతిక సంస్థ టైడీని కొనుగోలు చేస్తున్నట్లు ఫెనోమ్ మంగళవారం ప్రకటించింది. ఈ ఐదో స్వాధీనం,ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్ పీరియన్స్ ప్లాట్ఫామ్ పోర్ట్ ఫోలియోకు ఈ అదనపు జోడింపు ఉద్యోగులకు ఉత్పాద కత కోసం సన్నద్ధమయ్యే సమయాన్ని తగ్గించడానికి ఫెనోమ్ కు గల విజన్ ను బలపరుస్తుంది. అదే స మయంలో హెచ్ ఆర్ ప్రాక్టీష నర్స్ కు సమర్ధవంతమైన అనుభవాలను అందిస్తుంది. ఇవన్నీ ఒకే ప్లాట్ఫామ్ నుండి సృాఎష్టిస్తుంది. ఫెనోమ్ సీఈఓ, సహ-వ్యవస్థాపకుడు మహే బైరెడ్డి మాట్లాడుతూ, టైడీ చేరికతో, మేం ఆయా సంస్థల ఉద్యోగులు మొదటి నుండి ఉత్పాదకతను కలిగి ఉండేలా సంస్థలకు సాధికారికత అం దించడానికి సిద్ధంగా ఉన్నాం. ఆన్బోర్డింగ్ అనేది టాలెంట్ జర్నీలో కీలకమైన సందర్భం. ఇక్కడ అభ్యర్థులు ఉద్యోగులుగా మారుతారు మరియు ప్రతిభ గల నాయకులు వారిని విజయం సాధించేందుకు నియమిం చుకోవచ్చు. టైడీతో మేం అద్భుతమైన ఎండ్-టు-ఎండ్ టాలెంట్ అనుభవాన్ని సృాఎష్టించడానికి అభ్యర్థులు, ఉద్యోగుల మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తాం. ఉద్యోగి మొదటి రోజు ముందు వరకు అవసర మైన కార్యాచరణ దశలు, ధృాఎవీకరణలు, డాక్యుమెంటేషన్ను పూర్తి చేయడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. ఏప్రిల్లో జరిగిన ఐ యామ్ ఫెనోమ్ 2024లో ప్రకటించిన భారీ టెక్ ఆవిష్కరణల నేపథ్యంలో టైడీని ఫెనోమ్ కొనుగోలు చేసింది. తన వార్షిక సమావేశంలో, కంపెనీ టాలెంట్ ఎక్స్ పీరియన్స్ ఇంజిన్, + ఏజెం ట్స్ ను ఆవిష్కరించింది., టాలెంట్ లీడర్లు, టాలెంట్ మార్కెటీర్ల కోసం ఇది ప్రత్యేక ప్లాట్ఫామ్ అనుభవా లను అందిస్తుంది. అంతేగాకుండా, ప్రతిభావంతులను పొందడం, ప్రతిభ నిర్వహణకు సంబంధించి ఎన్నో ఆవిష్కరణలను ఆవిష్కరించింది. సహ వ్యవస్థాపకులు కిరణ్ మీనన్, నిఖిల్ గుర్జెర్, గౌరవ్ మాథురే తో సహా టైడీ బృాందం ఫెనోమ్కి మారు తుంది. హెచ్‌ఆర్ కోసం వ్యక్తులు ఎలా పని చేస్తారో పూర్తిగా పునర్నిర్వచించేలా టైడీని వీరు ప్రారంభించారు.

## 'సారిపల్లి' సహస్రపూర్ణ చంద్రదర్శన వేడుక..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : యువకళావాహిని ఆధ్వర్యంలో జంటనగరాల సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు సహస్ర పూర్ణ చంద్రదర్శన మహోత్సవం రవీంద్రభారతిలో నేడు జూలై3 న సాయంత్రం 5గం.లకు నిర్వహిస్తున్నారు. తెలంగాణ శాసనమండలి అధ్యక్షులు డా.గుత్తా సుఖేందర్‌రెడ్డి, డా.కేవీ రమణాచారి రిటైర్డ్ ఐఎఎస్,,డా.ఓలేటిపార్వతీశం సాహితీవేత్త,డా.మామిడి హరిక్రిష్ణ తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. జానపద కళాకారుల సాంస్కృతికప్రదర్శనలు, నాట్యగురువు డా.ఎస్పీభారతి శిష్యులచేఊ నృత్యహారతి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈమేరకు యువకళావాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ ఓ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆఫీసర్స్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పార్క్ స్థలం పరిశీలన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్‌కాలనీలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న పార్క్ ప్రాంతాన్ని మంగళవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దశల వారిగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని, అనంతరం కాలనీలో పర్యటించి త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి డిఇ దామోదర్, వాటర్ వర్క్స్ డిజియం రాజ్‌గోపాల్, ఎ.ఇ నరేందర్‌రెడ్డి, కాలనీ సెక్రటరీ మహేష్‌గుప్తా, వైస్ ప్రసిడెంట్ పవిత్ర, ట్రెజరర్ రఘుపతిరెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, మోహన్‌రెడ్డి, రమేష్, బిజెపి నాయకులు పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియస్ టెక్నాలజీస్ పదో వార్షికోత్సవ సంబరాలు

## ముఖ్య అతిథిగా హాజరైన సాయి సిల్క్స్ కళామందిర్ గ్రూప్ ఛైర్మన్, వ్యవస్థాపకులు ప్రసాద్ చలవాది





హైదరాబాద్,మేజర్ న్యూస్: పదేళ్ల క్రితం 2014 లో ఒక స్టార్టప్ కంపెనీగా ప్రారంభమైన బ్రిలియస్ టెక్నాలజీస్ ఇప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో 30 మిలియన్ డాలర్ల కంపెనీగా ఎదిగింది. ఈ దశాబ్ద వార్షికోత్సవాన్ని నగరంలో ఘనంగా నిర్వహించారు. సాయి సిల్క్స్ కళామందిర్ గ్రూప్ ఛైర్మన్, వ్యవస్థాపకులు ప్రసాద్ చలవాది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక అతిథులుగా అమెరికా నుంచి ఐటీ సెర్వ్ వ్యవస్థపక, బోర్డు సభ్యులు వచ్చారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 200 మంది ఉద్యోగులు,వాళ్ల కుటుంబసభ్యులు, స్నేహితులు హాజరై ఈ సందడి చేశారు. సీఈఓ రామ్ నరేష్ దండా,వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మద్దిపట్ల ,డైరెక్టర్ గురు కొమ్మినేని జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఐదు రకాల కూచిపూడి నృత్య రూపకాలను ప్రదర్శించగా అవి ఆహూతు లను ఎంతగానో అలరించాయి. అనంతరం బ్రిలియస్ లో మూడు, అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పనిచేసిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ రామనరేష్ దండా మాట్లాడుతూ, 2014లో బ్రిలియస్‌ను స్థాపించాం. ఈ పదేళ్లలో ఎంతో సాధించాం. మొదటి ఐదేళ్లు చాలా కష్టపడ్డాం. మొదట వారానికి వంద గంటల చొప్పున పనిచేయడం, పని చేయడానికి ఆర్థికంగా మద్దతు కావాలి.ఇవన్నీ మొదట్లో మేం ఎదుర్కొన్న సమస్యలు. ఐదేళ్ల తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. 2019 నాటికి కంపెనీ 15మిలియన్ డాలర్ల అమ్మకాలు సాధించింది. ఇప్పుడు 30 మిలియన్ డాలర్లకు ఎదిగింది. ఇందుకు ఉద్యోగుల నిబద్ధతే కారణం. వచ్చే పదేళ్లలో మనం కంపెనీని ఒకసారి కాదు, రెండుసార్లు రెట్టింపు చేయాలి. మనమంతా కలిసి దాన్ని సాధిస్తాం. అదే మన లక్ష్యం. 0-30 చాలా కష్టం. 30-60 అంత కష్టం కాదు. ఇప్పుడు మనం ఏం చేయాలో మనకు తెలుసు. అది చేస్తే చాలు. మనం చాలా టెక్నాలజీలలోకి విస్తరించాం. క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్ టెక్నాలజీ మీద కూడా దృష్టిపెట్టాం. సరైన సమయానికి సరైన టెక్నాలజీని ఎంచుకోవడం వల్ల ఇప్పుడు ఇంత విజయం సాధించాం. ఏఐ, మెషీన్ లెర్నింగ్ కోసం కొత్త ఉద్యోగులను కూడా తీసుకుంటున్నాం. ఇప్పటికే ఫార్చ్యూన్ 100 క్లయింట్లు అయిన అమెజాన్, యాపిల్, టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి సంస్థలకు సేవలు అందిస్తున్నాం. ఏఐ రంగంలోనూ మరింత మందికి మా సేవలు అందించాలని భావిస్తున్నాం” అని చెప్పారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మద్దిపట్ల మాట్లాడుతూ,ఇప్పటికే అమెరికా, ఇండియాలలో మా సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. త్వరలోనే కెనడా, మెక్సికో ప్రాంతాల్లోనూ స్థాపించాలనే ఉద్దేశంతో ఉన్నాము. అలాగే ఏఐ రంగంలోకి కూడా విస్తరించే ఆలోచన ఉంది. ఇప్పటివరకు మా సంస్థలో గానీ, ఇతర సంస్థలకు గానీ దాదాపు 800 మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించాం. గడిచిన పదేళ్లుగా మ క్లయింట్లు, భాగస్వాములకు ప్రతిరోజూ ప్రతి ప్రాజెక్టులోనూ అద్భుతమైన సేవలు అందించడమే మా ప్రధాన బలం.రాబోయే కొన్నేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా మరింతమంది క్లయింట్లకు సేవలు విస్తరిస్తాం, పలు రంగాలలో ఏఐ సొల్యూషన్స్ అందిస్తాం”అన్నారు.డైరెక్టర్ గురు కొమ్మినేని మాట్లాడుతూ, “బ్రిలియస్ ను 2014లో ప్రారంభించినప్పుడు చాలా చిన్నది. ఇప్పుడు వేర్వేరు ప్రాంతాల్లో కార్యాలయాలు ఉంది.

అంటే 2014లో కేవలం ఒక స్టార్టప్ కంపెనీగా ప్రారంభమైన బ్రిలియస్ టెక్నాలజీస్ సంస్థ.. ఇప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో గణనీయంగా ఎదిగింది. క్లయింట్లు తమ వ్యాపార లక్ష్యాలను సాధించడంలో సహాయపడే అత్యాధునిక పరిష్కారాలను అందిస్తూ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అంచెలంచెలుగా ఎదిగింది. డెవ్ ఆప్స్, క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, బ్లాక్ చెయిన్ లపై ప్రాథమిక దృష్టితో, బ్రిలియస్ టెక్నాలజీస్ బ్యాంకింగ్, ఫైనాన్స్, ఈ-కామర్స్, టెక్నాలజీ, హెల్త్ కేర్, టెలికమ్యూనికేషన్స్ లాంటి రంగాలలోని సంస్థలకు సేవలు అందిస్తోంది. ఇప్పుడు ఏఐ, మెషీన్ లెర్నింగ్ మీద దృష్టి సారించి మరో రెండు దేశాలకు విస్తరించే యోచనలో ఉంది అని తెలిపారు.

## జర్నలిస్టులకు వంద శాతం ఇండస్థలాలు కల్పిస్తాం

### తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రం ఫోటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ గా నియమితులైన కే శ్రీనివాస్ రెడ్డి, సాక్షి ఫోటో ఎడిటర్ గా ఉద్యోగ విరమణ చేసిన కే రవికాంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన కె విరహత్ అలీ ,రాష్ట్ర కార్యదర్శిలు వరకల యాదగిరి, కోశాధికారి ఎం వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే అనిల్ కుమార్, ఏ రాజేష్, సయ్యద్ గౌస్ మొయినుద్దీన్ లను తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం ఘనంగా సత్కరించింది. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కేఎన్ హరిలు ఇతర సభ్యులతో కలిసి శాలువాలు, మెమొంటో, పూలమాలలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు 100% ప్రయత్నిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంఖ్య మీడియాలో వస్తున్న మార్పులతో తగ్గిపోతున్నదని చెప్పారు. జర్నలిస్టుల ప్రధాన అసోసియేషన్ లే కాకుండా కుల సంఘాల పేరిట కూడా అసోసియేషన్లు ఏర్పడడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. దీనివల్ల జర్నలిస్టుల మధ్య ఐక్యత కొరవడుతుందని చెప్పారు. జర్నలిజానికి గౌరవం రావాలంటే అక్రిడేషన్ అవసరం అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో 22,000 మందికి అక్రిడేషన్లు ఉన్నాయన్నారు. ఒక హైదరాబాదులోనే 4,500 మంది ఉన్నారని చెప్పారు. అక్రిడేషన్లు అర్హులకు మాత్రమే అందాలన్నారు. రానున్న రోజుల్లో వీటిని స్ట్రీమ్ లైన్ చేస్తామని చెప్పారు. జర్నలిస్టులకు ఒకే ప్రదేశంలో కాకుండా నగరానికి నాలుగు దిక్కులలో స్థలాలను గుర్తించి అందజేస్తామని అన్నారు.

మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలలో గుర్తించి స్థలాలు ఇస్తామన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ను అనుసరించి ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు సైతం సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రిక ప్రముఖులు, ఫోటో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలను గుర్తించని ప్రభుత్వం

- ఒప్పందం ప్రకారం రిటైర్మెంట్ గ్రాంట్ చెల్లించాలి
- ఓట్ల కోసం స్కీములు ప్రవేశపెట్టే ప్రభుత్వాలు సేవకులకు ఇవ్వడంలో తాత్సారం ఎందుకు?
- అంగన్వాడి ల సమస్యలు పరిష్కరించకపోతే మరో ఉద్యమం తప్పదు
- సిఐటియు నాయకులు ఏర్పుల నరసింహ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ డ్యూటీ విరమణ, రిటర్మెంట్, సందర్భంగా, టీచర్ కి రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు ఇచ్చేంతవరకు పోరాటం చేస్తామని మంగళవారం హయత్ నగర్ విజయవాడ జాతీయ హైవే అంబేద్కర్ విగ్రహం దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ హయత్ నగర్ ప్రాజెక్ట్ 1990 ఏర్పడి నప్పటి నుంచి దాదాపుగా 36 సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకి పౌష్టికాహారం అందించి, చిన్నపిల్లల మలమూత్రాలు తీసి సేవ చేసిన వీరికి రిటర్మెంట్ సందర్భంగా కనీసం టీచర్ కి రెండు లక్షలు, ఆయా కి లక్ష రూపాయలు ఇస్తామని గత టిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ జీవో నెంబర్ 10 తీసుకొచ్చి జూలై ఒకటో తారీకు నుంచి పదవి విరమణ తీసుకోవాలని అంగన్వాడి ప్రాజెక్టు అధి కారులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ ప్రభుత్వాలు ఓట్ల కోసం అనేకమందికి స్కీముల పేరుతోనే ప్రకటనలు చేసి ఇస్తున్న వీరు అంగన్వాడీలకి రెండు లక్షలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కంటే ముందు 1975లో బాల్ బడి పేరుతో ప్రారంభమైన సెంటర్లు ఇన్ని సంవ త్సరా లుగా స్వచ్ఛందంగా ఈ ప్రభుత్వానికి పిల్లలకి ఇంత సేవ చేసిన వీరిని గుర్తించడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగివచ్చి వీరి డిమాండ్స్ ని ఒప్పుకొని ఇంటర్నెట్ బెనిఫిట్స్ రెండు లక్షలు, ఇవ్వాలని. లేక పోతే రాష్ట్రవ్యాప్తంగా పదవి విరమణ తీసుకుంటున్న టీచర్లను ఆయాలను ఏకం చేసి ఈ ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పే విధంగా పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్ అవు తున్న టీచర్లు అమృతము, జానకమ్మ, అరుణ, పాపమ్మ, ఆయాలు టీచర్లు పాల్గొన్నారు.

## వైభవంగా జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ బోనాల ఉత్సవాలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ నెహ్రూ నగర్ లోని జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయ బోనాల ఉత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జగదాంబ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండి అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, ప్రభుదాస్, ఫెరోజ్, ఆలయ కమిటీ సభ్యులు దశరథ్, జగన్, శంకర్, మంగ్య లాల్, రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలి : బండి రమేష్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పేర్కొన్నారు, ప్రజలు సమస్యలను ప్రస్తావించిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. నిధులు అవసరమైన చోట పనులు కొంత ఆలస్యమైనా పర్వాలేదు కానీ నిధులతో పనిలేని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్లో మంగళవారం ఆయన డిప్యూటీ కమిషనర్ రమేష్, టౌన్ ప్లానింగ్ ఇతర అధికారులతో వార్డు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను లేవనెత్తారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగం పై సమావేశంలో విమర్శలు వెల్లువెత్తాయి. మాజీ కార్పొరేటర్ సయ్యద్ బాబు మాట్లాడుతూ పాండురంగ నగర్ లో వంద ఫీట్ల రోడ్ స్థలంలో బిల్డింగ్ కు అనుమతి ఎలా ఇస్తారని అధికారులను నిలదీశారు. సర్వే నెంబర్లు సైతం మార్చి భవనాలకు అనుమతులు ఇవ్వడంపై స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ జరుగు తోంది. సఫ్దర్ నగర్ చెరువు నాలాను బస్తీలోకి మలుపు తిప్పడం ద్వారా అక్కడ ఇళ్లలోకి వరద నీరు ప్రవహించి స్థానికులు ఇబ్బంది పడుతున్నారని బండి రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కు సూచించారు. కాంగ్రెస్ నాయకురాలు రేష్మ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ లో ల ఐదు, ఆరు అంతస్తుల అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని వీటికీ అనుమతులు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి పక్కనే చెత్త వేయడంతో భరించలేని దుర్గంధం వ్యాపిస్తుందని, చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క ద్వారా దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు అధికారులకు దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తూము వేణు, మోయునుద్దిన్, లక్ష్మయ్య, విట్టల్ రెడ్డి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ 38వ సెయిలింగ్ వీక్ భారత దేశ క్యాలెండర్‌లో ల్యాండ్ మార్క్

## వేడుకగా ప్రారంభమైన 38 వ హైదరాబాద్ సైలింగ్ వీక్







ఆల్వాల్, మేజర్ న్యూస్ : 38వ హైదరాబాద్ సెయిలింగ్ వీక్ మంగళ వారం ఘనముగా ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ వేడుక లో ప్రారంభ వేడుకలో లెఫ్టినెంట్ జనరల్ జె. ఎస్. సిదానా,ఏ.వి. ఎస్ ఎమ్., డీ. జి . ఈ. ఎమ్. ఈ.,. సీనియర్ కల్నల్ కమాండెంట్, ప్యాట్రన్ ఈ ఎమ్ ఈ సెయిలింగ్ అసోసియేషన్. ఈ సంవత్సరం ఈవెంట్ వై ఏ. ఐ.,ర్యాంకింగ్ ఈవెంట్గా పనిచేస్తుందని మరియు ఐ. ఎల్. సి. ఏ.,7,6,4, బాలూరు, బాలికలు 470 క్లాస్ తో సహాపలు తరగతుల్లో పోటీలను కలిగి ఉంది.లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నే వై ఎస్. ఎమ్., కమాండెంట్ఎమ్. సి. ఈ. ఎమ్. ఈ.. , కల్నల్ కమాండెంట్ కార్ప్స్ ఆఫ్ ఈ. ఎమ్. ఈ., కమాండర్ ఈ ఎమ్ ఈ., సెయిలింగ్ అసోసియేషన్ మరియు ప్రెసిడెంట్ లేజర్ క్లాస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఏడాది హైదరాబాద్ సెయిలింగ్ వీక్ సెయిలింగ్ ప్రతిభకు, క్రీడాస్ఫూర్తికి పోటీగా నిలిచింది.భారతదేశానికి చారిత్రాత్మకంగా, ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ 15 సంవత్సరాలలో మొదటిసారిగా అంతర్జాతీయ మెజరర్స్ క్లినిక్, అంతర్జాతీయ న్యాయమూర్తుల సెమినార్ను కూడా నిర్వహించబడింది.సెయిలింగ్ పోటీలలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నత ప్రమాణాలను కొనసాగించడానికి, ప్రతిభను పెంపొందించడానికి ఈవెంట్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది.ఈ సంవత్సరం బహుళ-తరగతి రెగట్టా యొక్క పునరుజ్జీవనాన్ని కూడా సూచిస్తుంది, ఇవి సెయిలింగ్ ఔత్సాహికుల యొక్క విభిన్న శ్రేణిని ఒకచోట చేర్చి, భారతదేశంలో పెరుగుతున్న ప్రజాదరణ మరియు పోటీ స్ఫూర్తికి దోహదం చేస్తాయి. పూర్వగామి ఈవెంట్లలో సమగ్ర పవర్బోట్ కోర్సులు మరియు దేశం నలుమూలల నుండి వచ్చిన ఎన్. సి. సి., క్యాడెట్ నావికుల కోసం వై ఏ. ఐ., కోచింగ్ క్యాంప్ ఉన్నాయి, ఇది ఈవెంట్ యొక్క సమగ్ర నివేదిక.

## శృంగేరి మఠంలో అయ్యదేవర పురుషోత్తమరావు జయంతి కార్యక్రమం నివాళులు అర్పించిన నటులు, కవులు, కళాకారులు

### అభివన శ్రీ కృష్ణుడు అయ్యదేవర అని కొనియాడిన వక్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుప్రసిద్ధ రంగస్థల నటుడు అయ్యదేవర పురుషోత్తమరావు జయంతి సందర్భంగా అలకాపురి శృంగేరి మఠంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలెం కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. శ్రీరంగాచార్య ప్రసంగిస్తు అయ్యదేవర పురుషోత్తమరావు అభినవ శ్రీ కృష్టుడని, వెయ్యి పర్యాయాలు వారు రంగస్థలంలో శ్రీ కృష్ణుడుగా నటించారని, నాటకరంగానికి వారు చేసిన సేవలను కొనియాడారు. సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు తన ప్రసంగంలో అయ్యదేవర పురుషోత్తమరావు నటుడు మాత్రమే కాదని, మంచి రచయిత అని, వారు రచించిన మర్యాద పురుషోత్తమ పేరిట రచించిన రామాయణ కావ్యము, శ్రీ కృష్ణ దేవరాయలు కావ్యము, పాఠకుల అభిమానాన్ని చూరగొన్నాయని, భువన విజయం సాహిత్య కార్యక్రమంలో వారు అనేక పర్యాయాలు శ్రీ కృష్ణదేవరాయలుగా నటించారన్నారు. కార్యక్రమంలో పురాకృతి అధ్యక్షుడు పుట్రేవు నీలకంఠేశ్వరరావు, ఆలయ ధర్మకర్త కె. శ్రీనివాస్, ఎర్రస్వామి చౌదరి, మాధవశర్మ, సామ శ్యాంప్రసాద్, నారపరాజు రామచంద్రరావు తదితరులు తమకు అయ్యదేవర పురుషోత్తమరావుతో ఉన్న అనుబంధాన్ని గర్తు చేసుకున్నారు. అయ్యదేవర పురుషోత్తమరావు కుమార్తె బసవరాజు విజయలక్ష్మి, మనుమడు బసవరాజు కిరణ్ కార్యక్రమానికి హాజరై నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చోడేశ్వర నాట్య కళా మండలి వారి ఆధ్వర్యంలో తిరుపతి వేంకట కవులు రచించిన పాండవోద్యోము నాటకంలో ముఖ్యమైన ఘట్టము శయన దృశ్యం ను ప్రదర్శించారు. ఈ నాటకంలో మహబూబ్‌నగర్‌కు చెందిన బంగారు పెద్ద వెంకటయ్య శ్రీ కృష్ణుడుగాను, అచ్యుతునిగా శివరామప్రసాద్, దుర్యోధనుడుగా బి నారాయణ స్వామి అర్జునుడుగా తమ పాత్రలను చక్కగా పోషించగా అడవి రాముడు హార్మోనియం సహకారాన్ని, పరమేశ్వర్ మేకప్‌ను అందించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వ్యయ ప్రయాసాలకోర్చి మల్లాది వెంకటరమణ చక్కగా నిర్వహించారని, మల్లాది శ్రీ సాయి హరీష్ తన సహకారాన్ని అందించారని వారు తెలిపారు.

# ఘనంగా బంగారు మైసమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : మంగళవారం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ విజయ దుర్గా సమేత బంగారం మైసమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం ద్వారా కార్యసిద్ధి కలిగి విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ ఆగం రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మినారాయణ, పందిరి యాదగిరి, ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, మహేష్, దొరబాబు, పి. కిషన్, రాము, రఘు, బాలస్వామి, వినోద్, ఎస్. సురేష్, సీసీ. సురేష్, సోఫాన్, రవి, మేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రలు మనిషిని తరింప చేస్తాయి : కౌన్సిలర్ బుచ్చిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : తీర్థయాత్రలు మనిషిని తరింప చేస్తాయని, పారమార్థికత వైపు మరలించేందుకు పుణ్య యాత్రలు ఎంతగానో ఉపకరిస్తాయని కౌన్సిలర్ వనిత బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 19 వార్డ్ వనిత బుచ్చిరెడ్డి ఇందిరమ్మ కాలనీ కార్యకర్తలు, కాలనీ వాసులు కలిసి ముందుగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకొని తరువాత సాక్షి గణపతి, ఉమా మహేశ్వరం మహానంది, జోగులాంబ దర్శించుకోవడం జరిగింది. శ్రీశైల దేవస్థానం మహానంది దేవస్థానం అర్చకలతో బుచ్చి రెడ్డికి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.

# రియల్‌మీ సి63 స్మార్ట్ ఫోన్ విడుదల

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రియల్‌మీ అనేది భారత యువతలో అత్యధిక పేరుగాంచిన బ్రాండ్. ఇది తాజాగా రియల్‌మీ సి63 లాంచ్‌ని ప్రకటించింది. ఇది వారి ఛాంపియన్ సిరీస్ ఒక అత్యాధునిక బ్రాండ్. రియల్‌మీ సి63 అనేది ఒక తక్కువ ధరకి లభించే స్మార్ట్ ఫోన్. ఇది ఈ విభాగంలో వేగన్ లెదర్ డిజైన్‌తో వస్తుంది. అది స్టైల్‌ని, మన్నిక ను అందిస్తుంది. రియల్‌మీ 63 45 వాట్స్ వేగవంతమైన ఛార్జింగ్‌తో వస్తుంది. అది వేగవంతమైన పవర్ అప్‌లను, తక్కువ డౌన్‌ని అందిస్తుంది. ఇది దృఢమైన 5000ఎంఎహెచ్ బ్యాటరీని, రోజంతా ఎక్కువ కాలం వాడేవారికి వాడటం ఎక్కువకాలం మన్నికను అందిస్తుంది. రియల్‌మీ సి63 ఫ్లాగ్‌షిప్ స్థాయి అనుభవంతో పాటు అధునిక ఫీచర్‌లను అనగా ఎయిర్ గెస్చర్స్, రెయిన్ వాటర్ స్మార్ట్, రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్‌ని, అత్యంత ప్రశంసలు పొందిన మినీ క్యాప్సూల్ 2.0ని అందిస్తుంది. రియల్‌మీ సి63 లెదర్ బ్లూ, జెడ్‌గ్రీన్ అనే రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది. ఒక స్టోరేజ్ రకంలో 8,999 రూపాయలకు 4.జిబి+128 జీబీలో అందుబాటులో ఉంటుంది. దీని అమ్మకాలు జులై 3 మధ్యాహ్నం 12 గంటల నుంచి రియల్‌మీ డాట్‌కామ్, ఫ్లిప్‌కార్డ్ ఇత ర ముఖ్య ఛానల్స్‌లో అందుబాటులో ఉంటుంది.

## ఘనంగా గోషామహల్‌లోని శ్రీమల్లయ్య పాక్షి మఠ్ శ్రీ ఉజలి మహంకాళి మాతా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ దినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కార్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీ మల్లయ్య పాక్షి మఠ్ శ్రీ ఉజలి మహంకాళి మాతా (ఐదు గుళ్లు) అమ్మవారి విగ్రహ ప్రతిష్ట దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో శ్రీఉజలి మహంకాళి మాతా దేవాలయ కమిటీ,గోషామహల్ ఆరె కటిక సూర్యవంశీ సంఘ్ కమిటీ ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో తెల్లవారు జామున 5.01 గంటలకు అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం,గణేష్ పూజా,హవనము,వరుణ పూజ,ఆ తర్వాత అమ్మవారికి సామూహిక కుంకుమార్చన,హారతి కార్యక్రమా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం అమ్మవారి ఆలయంలో పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాలాజీకే బల్‌రామ్ తదితరులు అమ్మవారి ఆలయంకు విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో భక్తులందరికి అన్నదాన కార్యక్రమం జరిగింది.

## స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను తెరచిన బల్దియా అదనపు కమిషనర్ రాజేశ్వరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చుడిబజార్‌లోగల బల్దియా వార్డు ప్రక్కనగల హాల్‌లో మంగళవారం స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను బల్దియా అదనపు కమీషనర్ (ఏలక్షన్స్) రాజేశ్వరి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రక్రియలో బి.జె.పి. తరపున నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ తరపున రాజేష్, బి.ఎస్.పి. పార్టీ తరపున నందీష్‌లు ఉన్నారు.



జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆచార్య టి.గౌరీశంకర్ (తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ )కు జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.రావూరి భరద్వాజ పురస్కారాన్ని, డి.సురేఖామూర్తికి రావూరి కాంతమ్మ స్మారక సంగీత సేవా పురస్కారాన్ని ప్రదానం వేడుక ఈనెల 5న త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ బి.శేష శయనారెడ్డి, డా.జే,చెన్నయ్య, డా.ఈమని శివనాగిరెడ్డి, రావూరి వెంకట కోటేశ్వరరావు అతిథులుగా పాల్గొంటున్నారు. ఈమేరకు గుదిబండి వెంకటరెడ్డి 'జీవీఆర్' ఛైర్మెన్, వీవీరాఘవరెడ్డి ప్రధానకార్యదర్శి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆరోగ్య మంత్రిని కలిసిన ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి నేతలు

- ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు తమకు గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయాలి
- జీవో నెంబర్ 1273 ద్వారా శిక్షణకు ఏర్పాట్లు చేయాలి
- తమపై జరుగుతున్న దాడులను, కేసులను అరికట్టాలి
- తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నేతల డిమాండ్






హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మినిస్టర్ కోటర్స్ లో తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నేతలు టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం, విజ్ఞాన దర్శిని కన్వీనర్ రమేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి వేదిక నేతలు శంకర్ ముదిరాజ్, టి రమేష్, బాల బ్రహ్మాచారి, వెంకటరెడ్డి, హుస్సేన్, మోహన్ లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్స్ ఇవ్వాలని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జీవో నెంబర్ 12 73 ద్వారా వివిధ సెంటర్లలో 12900 మంది ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ పూర్తి చేశారన్నారు. కానీ వారికి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అనాటి ప్రభుత్వం అందించడంలో విఫలమైందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే జీవోను పునః ప్రవేశపెట్టి తద్వారా ఆర్ఎంపి ,పి ఎం పి లకు గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. రానున్న బడ్జెట్లో తమ శిక్షణ కోసం నిధులను కేటాయించి తమ జీవితాలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వయసుతో సంబంధం లేకుండా ఈ వృత్తిని కొనసాగిస్తున్న అందరికీ గుర్తింపు సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వారు తమపై చేస్తున్న దాడులను నిలిపివేసి ఇప్పటివరకు పెట్టిన కేసులను ఎత్తివేయాలని పేర్కొన్నారు. తమ సమస్యలను విన్నమంత్రి 15 నుంచి 20 రోజుల్లో ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి వేదిక ద్వారా సమస్యను తన దృష్టికి తెచ్చినందుకు మంత్రి తమను అభినందించారని చెప్పారు. రాష్ట్రంలోని మిగిలిన సంఘాల నేతలు కూడ ఐకమత్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం గుర్తించాలన్నారు. కనుక ఈ ఉమ్మడి వేదిక ద్వారా ఆర్ఎంపి, పిఎంపీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తమ పోరాటం సాగుతూనే ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.

# పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేనిది..

## ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాధించింది



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి భూములను అప్పగించేందుకు కేంద్ర రక్షణ శాఖ ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేయటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలకు, తెలంగాణ అభివృద్ధి పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం రక్షణ శాఖ భూములు సాధించారు. కంటోన్మెంట్ ను మిలట్రీ పరిధి నుండి మినహాయింపు తెచ్చారు. ?తాజాగా స్మార్ట్ సిటీల కాలపరిమితిని వచ్చే ఏడాది మార్చి వరకు పొడిగింపు సాధించారు. పదేళ్లలో కేసీఆర్ చేయలేనిది, ఆరు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించారని అన్నారు. పనిమంతుడికి, మాటల మాంత్రికుడికి తేడా ఇదేనని అన్నారు. అభివృద్ధి పట్ల అంకితభావంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఆరు నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త వ్యూహాలతో, సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళు తుందని అన్నారు. విపక్షాల విమర్శలకు ఆస్కారం లేకుండా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయి

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో తీవ్రతరమైన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రూప్ 1 విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హతను పెంచాలి అన్నారు. అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ను ఇవ్వాలి అన్నారు . అలాగే ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డీఎస్సీ ని ప్రకటించాలి అన్నారు. పోటీ పరీక్షలలో మహిళలకు 33% రిజర్వేషన్ ను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలపైన ఎమ్మెల్సీ కోదండరాం వెంటనే స్పందించాలి అన్నారు. కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం అధికార ప్రతినిధి అమర్నాథ్ యాదవ్, జిల్లా బీజేవైఎం నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చారి, హరి ప్రసాద్, సాయికుమార్, రాహుల్, సురేష్, పాషా, రాజు, శ్రీను, రాము, భరత్, చందు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నైలో క్యాప్‌జెమినీ విస్తరణ

Capgemini

హైదరాబాద్, మేజర్ న్యూస్: క్యాప్‌జెమినీ చెన్నైలో అత్యాధునిక సౌకర్యాన్ని అభివృద్ధి చేస్తుంది. స్థానిక ప్రతిభకు సాధికారత కల్పిం చడంతో పాటు తమిళనాడులో ఆవి ష్కరణ, వృద్ధి, స్థిరత్వాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో కంపెనీ రాబోయే మూడేళ్లలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

ఐదు వేల సీట్లతో ఏప్రిల్ 2027లో ఇది పూర్తవుతుంది. క్యాంపస్ అధునాతన సమర్థవంతమైన సాంకేతికతలను ఏకీకృతం చేస్తుంది. రీసైకిల్ చేసిన పదార్థాలను ఉపయోగించనుంది. నిర్మాణ సమయంలో వర్షపు నీటి సేకరణ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా ఆధారితమైన ఈ గ్రీన్ క్యాంపస్ స్థిరమైన వ్యాపార పద్ధతుల పట్ల క్యాప్‌జెమిని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మూడు కోట్లు ఇవ్వనుంది. ఈ సందర్భంగా క్యాప్‌జెమినీ ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ విజయ్ చంద్రమోహన్ మాట్లాడుతూ చెన్నైలో మా కొత్త నిర్మాణాన్ని ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడి మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. పరిశ్రమ భవిష్యత్తును రూపొందించడంలో తమిళనాడులో ఆవిష్కరణ, స్థిరమైన వృద్ధిని స్థానిక ప్రతిభపై పెట్టుబడి పెడుతున్నామన్నారు. కమ్యూనిటీల శ్రేయస్సును మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టీఆర్‌బీ రాజా మాట్లాడుతూ నగరంలో ఆఫీస్ స్పేస్ వేగవంతమైన వేగానికి రుజువుగా, టెక్నాలజీలో పెట్టుబడుల కోసం చెన్నై ప్రపంచవ్యాప్త గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రపంచ స్థాయి సాంకేతిక సదుపాయం మన స్థానిక ప్రతిభ నాణ్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. 2030 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే రాష్ట్ర దృష్టికి మరింత మద్దతునిస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఎంకే స్టాలిన్ కీలక పాత్ర పోషించారన్నారు. ఈ అత్యాధునిక సౌకర్యాల నిర్మాణాన్ని ప్రారంభించినందుకు క్యాప్‌జెమినీని అభినందిస్తున్నట్లు తెలిపారు.

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా : పన్నాడి రమేష్

#### కెపి హెచ్ బి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఏర్పాటు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పన్నాడి రమేష్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం నూతనంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం అధ్యక్షుడుగా పన్నాడి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు నర్సిములు నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులను పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు స్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, చంద్రమౌళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పులిగోళ్ల శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ లో పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా నాయకులు అల్లాపూర్ డివిజన్ నివాసి పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ కు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ మా మిత్రుడు, సోదరుడు, సేవా భావం కలిగి ఉన్నవాడు అనేక ధార్మిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి గుర్తింపును సంపాదించుకున్నటువంటి మా శ్రీనివాస్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి మరొకసారి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి యాదవ్, అల్లాపూర్ డివిజన్ బిజెపి నాయకులు, మీడియా మిత్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్‌లో సత్తా చాటిన తెలంగాణ క్రీడాకారులు



హైదరాబాద్: ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియాను ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ మరియు ఫిట్ ఇండియా మూమెంట్స్ వారు గుర్తించారు. నీతి ఆయోగ్ భారత ప్రభుత్వం వారు ఆమోదించారు. మన తెలంగాణ క్రీడాకారులు "ఇండో నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ - 2024"కి ఎంపికయ్యారు. నేపాల్ రంగశాల స్టేడియం (పోఖారా)లో జూన్ 26, 27, 28, 29, 30 2024న నిర్వహించారు. ఖేలో భారత్ యూత్ గేమ్స్ అథ్లెటిక్స్, కరాటే, కబడ్డీ, సిలంబం, యోగా, ఫుట్‌బాల్, ఖోఖో, ఎయిర్ రైఫిల్ షూటింగ్, ఆర్చరీ, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, క్రికెట్, తైక్వాండో, నేపాల్ లో జరిగింది. తెలంగాణా రాష్ట్ర ఎయిర్ రైఫిల్ షూటింగ్ ప్లేయర్లు "ఇండో-నేపాల్ ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ 2024"లో 10మీ ఎయిర్ రైఫిల్ షూటింగ్ టార్గెట్- పీప్-సైట్ పాల్గొని వ్యక్తిగత, ద్వంద్వ జట్టు వంటి వివిధ విభాగాల్లో 6-బంగారు, 2 సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. ఇందులో చక్రత్ సాయిహన్సిక అండర్ 17 ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, డ్యూ-టీమ్‌కి 1-సిల్వర్ మెడల్, సర్దార్ అంగద్ సింగ్ సిద్ధూ అండర్ 17, ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, డ్యూ-టీమ్‌లో 1-సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.గుగ్లావత్ సురేందర్ - అండర్ 25, పిస్టల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్ డ్యూ-టీమ్‌లో 1-గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. రాథోడ్ సంతోష్ అండర్ 30 లో బ్రేక్ బారెల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్, డ్యూ-టీమ్ 1- సిల్వర్ మెడల్, బైరగోని అరుంకుమార్ - ఓపెన్ కేటగిరీ ఎయిర్ రైఫిల్, వ్యక్తిగతంగా 1-గోల్డ్ మెడల్ , 1- డ్యూ-టీమ్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకుని సత్తా చాటారు.

# డబుల్‌బెడ్ రూముల పంపిణీపై సమీక్ష

## అర్హులైన ప్రతీ కుటుంబానికి అందజేస్తామని స్పష్టం చేసిన ఎం.ఆర్.ఓ



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో నిర్మాణం చేపట్టిన డబుల్‌బెడ్ రూముల పంపిణీపై ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు ఖైరతాబాద్ ఎంఆర్ఓ నహీముద్దీన్ కమలానగర్ వాసులతో మంగళవారం సమావేశం నిర్వహించి లబ్ధిదారుల లీస్ట్ విషయంలో సమీక్ష చేశారు. ఇండ్లు కోల్పోయిన వారు, ఎంతమందికి డబుల్‌బెడ్ రూములు అందాయి, మిగిలిన వారు ఎంతమంది ఉన్నారు లాంటి వివరాలను సేకరించారు. పూర్తి అయిన నిర్మాణంలో నేటి వరకు 102 మంది కుటుంబాలకు డబుల్‌బెడ్ రూం అందజేయడం జరిగింది మిగితా 44 మందికి ఇండ్లు కేటాయించాల్సిన అవసరముందని స్థానిక నాయకులు ఎంఆర్ఓ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం ఎంఆర్ఓ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల విషయంలో నెలకొన్న సమస్యల నివృత్తి మేరకు సమిక్ష నిర్వహించడం జరిగింది. సేకరించిన పూర్తి వివరాలను ఆర్డీఓకు అందజేసి విచారణ అనంతరం అర్హులైన ప్రతీ కుటుంబానికి డబుల్‌బెడ్ రూం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, ఆర్ఐ కిరణ్ రాజ్, నేతలు సాయిలు, యాదయ్య, మన్సూర్, ముబిన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమత్ ప్రత్యంగిరా కృత్యాతంత్రం పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలని శ్రీ సంతోష్ నగర్ లోని శ్రీ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠంలో శ్రీ నిఖిలేశ్వరానంద స్వామిజి (డా నారాయణ దత్త శ్రీమాల్) స్వామి ఆరాధన ఉత్సవాల్లో.. పూజ్యు గురుదేవులు స్వామి మధుసూదన సరస్వతి కలం రచనలు శ్రీ నిఖిల తంత్రాలులో బాగంగా గురుదేవుల అనుగ్రహ ఆశీస్సులతో సుబ్రహ్మణ్యం స్వామిచే నూతనంగా రచించబడిన శ్రీ హనుమత్ ప్రత్యంగిరా కృాఎత్యాతంత్రం పుస్తకాన్ని మంగళవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠం చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను అభినందిస్తూ పీఠం నిర్మాణానికి తన వంతు కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృాఎష్ణమోహన్ మాట్లాడుతూ రాక్షస సంహారం చేయడానికి ఆదిపరాశక్తి అవతారాలే ప్రత్యంగిరా అవతారాలని, ఇందులో భాగంగా హనుమత్ ప్రత్యంగిరా కృాఎత్యాతంత్రం పుస్తక ఆవిష్కరణ చేసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద స్థానికంగా చేపడుతున్నటువంటి సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాం




పేట్ కార్పొరేటర్ ఆగం రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ, పందిరి యాదగిరి, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు, సీనియర్ జర్నలిస్ట్ రమేష్ సర్వేపల్లి, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, మాలతి శ్రీనివాస్, సూర్య సుందరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన సంక్షేమ భవనం ప్రారంభం

- ఐక్యమత్యంతో కాలనీ అభివృద్ధికి ముందుకు సాగాలి
- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతో సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ సంక్షేమ సంఘం వారు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న కాలనీ సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రాంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు ఐక్యమత్యంతో ఉంటు కాలనీ అభివృద్ధి సంక్షేమం కోసం ముందుకు సాగాలన్నారు. కాలనీ వాసుల కోరిక మేరకు సంక్షేమ సంగం భవనం పై అంతస్తుల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలోని మహి ళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించే దిశగా ముందుకు సాగాలని ఆ దిశగా సంక్షేమ సంఘం భవనాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ క మ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే ఆరు లక్షల రూపాయలు అందజేశారని, మిగతా నిధులు తమంతా సమకూర్చుకొని సంక్షేమ సంఘం భవనం నిర్మించుకున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు ఆరె వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నిట్లు కృష్ణ, ఉపాధ్యక్షులు బండి ఆంజనేయులు, కె.వి వరప్రసాద్, సంయుక్త కార్యదర్శులు చప్పిడి సత్యనారాయణ, గోనె ప్రభాకర్‌రెడ్డి, సయ్యద్ యూనిస్‌ఖాద్రి, కార్యవర్గ సభ్యులు రంగాచార్యులు, క్రిష్ణారెడ్డి, రణధీర్‌రెడ్డి, మణిబాబు, శ్రీదర్, రామిరెడ్డి, రవికుమార్, సుధాకర్, ప్రణీత్‌కుమార్, విక్రాంత్, గోవర్ధన్‌రెడ్డి, గగన్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముద్దగౌని సుమన్‌గౌడ్, మాధవరం నర్సింహ్మారావు, మునగాల రాఘవేందర్‌రావు, గడ్డం మల్లేష్‌గౌడ్, అనిల్‌కుమార్, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియును సందర్శించిన శ్రీలంక జర్నలిస్టుల బృందం

గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హైదరాబాద్ విశ్వవిద్యాలయంను మంగళవారం శ్రీలంకకు చెందిన పలువురు జర్నలిస్టుల బృాఎందం సందర్శించింది. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారంతో నగరంలోని ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ఇనిస్టిట్యూట్లో మీడియా మేనేజ్మెంట్ ఫర్ జర్నలిస్టు అండ్ మీడియా ప్రొఫెషనల్స్’ అనే అంశంపై కొనసాగుతున్న రెండు వారాల శిక్షణా కార్యక్రమంలో భాగంగా హాజరైన శ్రీలంక మీడియా ప్రతినిధులు హెచ్సీయూలోని సరోజిని నాయుడు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్ను సందర్శించారు. అక్కడి అధ్యాపకుల నుంచి అత్యాధునిక కమ్యూనికేషన్, మీడియాకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం వర్సిటీ వీసీ ప్రొఫెసర్ బీజే రావు, రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్లను కలిశారు. శ్రీలంక మీడియా బృాఎందంలో శ్రీలంక ప్రధానమంత్రి సలహాదారు (మీడియా అండ్ అంతర్జాతీయ వ్యవహారాలు) సుగీశ్వర పీ సేనాధిరతో పాటు ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ప్రతినిధి డాక్టర్ కే సుకుమార్ ఉన్నారు.




## శ్రీపోచమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి

- మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్
- మేయర్ సొంత నిధులు రూ. 7 లక్షలతో ఆలయం నిర్మాణం పనులు ప్రారంభం
- బోనాల జాతర వరకు పూర్తి చేస్తాం
- బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తాం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః శ్రీపోచమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. 12వ డివిజన్‌లోని శ్రీరాంనగర్ కాలనీలో మేయర్ నివాసం వద్ద ఉన్న శ్రీపోచమ్మ ఆలయం నూతన నిర్మాణానికి మేయర్ శాంతికోటేష్‌గౌడ్ సొంత నిధులు రూ. సుమారు 7 లక్షల నిధులతో స్లాబ్ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కాలనీలోని పోచమ్మ అమ్మవారి ఆలయానికి ఎంతో ప్రాశస్త్యముందని, ఏ శుభకార్యం చేసిన ముందుగా అమ్మను దర్శించుకుని ప్రారంభిస్తామని తెలిపారు. చిన్నగా ఉన్న అమ్మవారి ఆలయాన్ని సొంత నిధులు వెచ్చించి కార్పోరేషన్‌లోనే ప్రత్యేకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈఆలలయ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. వచ్చే బోనాల జాతర వరకు ఆలయాన్ని పూర్తి చేసి బోనాలను పండుగను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఆలయ కమిటి అహర్నిషలు కష్టపడుతున్నట్లు ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మునిగాల సతీష్‌కుమార్‌మేరు, 6వ డివిజన్ కార్పోరేటర్ పల్లపు రవి, ఆలయ కమిటి అధ్యక్షులు దొంతగాని సాంబయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌చారి, కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బాబు సత్యనారయణ, సుశీల, శిల్పి సత్యనారయణ, రాము, కృష్ణ, రవిందర్‌యాదవ్,ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## 22 ఏళ్లుగా ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

### శ్రీ శక్తి గణపతి దేవాలయం ట్రస్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రామ్ కోటి లోని శ్రీ శక్తి గణపతి దేవాలయం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. గత 22 సంవత్సరాలుగా దేవాలయ పరిధిలోని ప్రభుత్వ ,ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం దాదావు 3,000 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ ఏడాది 30 వేల నోట్ బుక్స్ ను పంపిణీ చేయాలని నిర్దేశించుకున్నట్లు ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ యాదవ్, ధర్మకర్త రఘునందన్ లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామ్ రాటి, అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిమితులు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు బయ్యన దొడ్డి శివాలయం పరిధిలో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. నిర్మాణ దారుడు అధికారులను పక్కనపెట్టి నిర్మాణం కొనసాగిస్తున్నాడని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. పరిమితులు మించి నిర్మిస్తున్న నిర్మాణంపై టౌన్ ప్లానింగ్‌అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గీతమ్‌లో ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సు

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ పేరిట కొత్త కోర్సును గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ మెన్నెక్ జోన్ (ఏఎంటీజెడ్). అకాడమీ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ (ఏహెచ్ఎ)ల సంయుక్త సహకారం తో దీనిని ప్రారంభించినట్టు ఈ కోర్సు సమన్వయకర్త డాక్టర్ ఐ.బీ.రాజు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆరోగ్య పరిరక్షణకు తదుపరి తరం నాయకులను రూపొంది ంచే లక్ష్యంతో ఈ కోర్సును ఆరంభించామని, ఆరోగ్య సంరక్షణ రంగంలోని చిక్కులతో అధునాతన నిర్వహణ పద్ధతులను ఇది అనుసంధానిస్తుందని డాక్టర్ రాజు తెలిపారు. ఈ రెండేళ్ల పూర్తికాల ఎంబీఏ కోర్సు విద్యార్థులకు ప్రయోగాత్మక అనుభవం, పరిశ్రమ-ఆధారిత అభ్యాస అవకాశాలను అందిస్తుందన్నారు. ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ కోర్సులతో కోర్ బిజినెస్ సూత్రాలను మిళితం చేసే అంతర్ విభాగ పాఠ్య ప్రణాళికతో ఈ కోర్సును రూపొందించినట్టు ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణ రంగంలో నాయకత్వ పాత్రలకు విద్యార్థులను సిద్ధం చేసే లక్ష్యంతో ఈ విశిష్ట ఎంబీఏ కోర్సును ప్రారంభించినట్టు డాక్టర్ ఐ.బీ.రాజు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ పరిశ్రమకు అనుగుణంగా క్లిష్టమైన నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించడంతో, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, హెల్త్ కేర్ కన్సల్టెంట్, హెల్త్ సర్వీసెస్ మేనేజర్ తో సహా వివిధ పాత్రలను పోషించడానికి తమ పట్టభద్రులు సన్నద్ధులవుతారని పేర్కొన్నారు.ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ కోర్సులో ప్రధాన ఐచ్ఛిక పాఠ్యాంశాలు,బహుళ రంగాలపై అవగాహనతో పాటు ఇంటర్న్షిప్ అవకాశాలు విద్యార్థులకు చక్కటి విద్యానుభవాన్ని అందిస్తాయని డాక్టర్ రాజు అభిప్రాయపడ్డారు. హెల్త్ కేర్ పరిశ్రమ నిపుణులతో అనుసంధానం కావడానికి, ఆరోగ్య పరిరక్షణ రంగంలోని ఆధునిక ధోరణలతో పాటు ఆ రంగ అభివృద్ధిపై కూడా అవగాహన ఏర్పంచుకునే వీలుందన్నారు. ఈ కోర్సు చదవాలనుకునే ఔత్సాహికులకు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను ప్రారంభించామని, ఆసక్తి గల విద్యార్థులు గీతం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు, ఆర్థిక అవసరం ఉన్నవారికి ఉపకార వేతనాలు (స్కాలర్షిప్లు) అందుబాటులో ఉన్నాయన్నారు. అర్హత, ప్రవేశ వి వరాలు,స్కాలర్షిప్ గురించి మరింత సమాచారం కోసం https:// apply. gitam. edu/?? ని సందర్శించాలని లేదా పి.మల్లేశ్వ రరావు 99488 77755ని సంప్రదించాలని ఆయన సూచించారు.

# కమ్యూనిస్టుల చరిత్రను అక్షరీకరించిన డా.షేక్ హసీనా



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : 24యేళ్ళ మీడియా అనుభవంతో మహిళాపక్షపాతిగా రచనలు చేసారు జర్నలిస్టు డా. షేక్ హసీనా. రాజకీయాలలో మహిళలు,మహిళలు-మీడియా, తెలంగాణ రాజకీయాలలో మహిళలు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో మహిళలు, భారతదేశంలో మహిళా ముఖ్యమంత్రులు, భారతదేశంలో మహిళా గవర్నర్లు,కీర్తిశిఖరాలు,భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు పలువురు మహిళల జీవిత చరిత్రలు డా.హసీనా రాసారు. 'అసెంబ్లీలో ఒకే ఒక్కడు' కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం శాసన సభ్యునిపై తాజాగా హసీనా 56పేజీల పుస్తకాన్ని రాసారు.హసీనా మాతృమూర్తి 'షేక్ మల్లికా 'కు పుస్తకాన్ని అంకితమిచ్చారు.11అంశాలుగా కూనంనేని జీవితప్రస్థానాన్నిహసీనా వివరించారు. సీపీఐ అసెంబ్లీ, లోక్‌సభ ప్రస్థానాన్ని సమాంతరంగా వివరించారు.ప్రజల మనిషి కూనంనేని జీవితం స్ఫూర్తివంతమైనదని, యువతకు కూనంనేని ఉద్యమ,ప్రజాజీవితాన్ని తెలియజేసేందుకే ఈ రచన చేసామని హసీనా తెలిపారు. సీఆర్ ఫౌండేషన్ వివరాలను ఈ పుస్తకంలో తెలిపారు. అక్కడ ఉన్న ఉద్యమకారుల వివరాలను తెలిపారు. కమ్యూనిస్టు పెద్దల జీవితాలను ఈ రచనలో మనం చూడవచ్చు.

# ఆల్వాల్ సాయి బృందావన్ కాలనీలో ప్రమాదకరంగా ఇనుప కరంటు స్తంభాలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ జి హెచ్. ఎమ్ సి పరిధిలోని సాయి బృఎందావన్ కాలనీ లో ఏర్పాటు చేసిన ఉద్యుత్తు ఇనుప సంఘాలు, వాటి స్థానే సిమెంట్ స్తంబాలను ఏర్పాటు చేసి ప్రజలు ఉధ్యుత్ ఘాతానికి గురి కాకుండా చూడాలని, తక్షణం సంబందిత విధ్యుత్ శాఖ అదుకారులకు తాగు ఆదేశాలు ఇవ్వాలని మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజ శేఖర్ రెడ్డి కీ మంగళవారం కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఇనుప స్తంబాలు ఉండటం, అందునా ఇది వర్షాకాలం కావడం వల్ల అనుకుకుండా కరంటు ఇనుప స్తంబాలకు ప్రవేహించి ఎవరైనా పొరపాటున స్తంబాలను ముట్టుకున్నా, తాకినా ఉధ్యుత్ ఘాతానికి గురై ప్రాణాలు పోయే ప్రమాదం పొంచివున్నదని ఆయనకు వివరించారు.ఐ కార్యక్రమం లో బి. ఆర్. ఎస్. సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్, సుభాష్, భగ్వేందర్, బాలి, సురేందర్, సత్యనారాయణ, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగూడా కట్ట మైసమ్మ ఆలయానికి ఎంఎల్ఏ పద్మారావు గౌడ్ వ్యక్తిగత విరాళం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బోనాలు పండుగను పురస్కరించుకొని చిలకలగూడాలోని చారిత్రాత్మక కట్టమైసమ్మ దేవాలయానికి సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తన వ్యక్తిగత విరాళాన్ని అందించాలని నిర్ణయించారు. ఆలయంలో పంచరంగులకు కనీసం ఏడు లక్షల నిధులు ఖర్చవుతాయని ఆలయం అధికారులు అంచనా వేశారు. పంచరంగుల ఖర్చు కింద ఏడు లక్షల డబ్బులను తన వ్యక్తిగత విరాళంగా పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ప్రకటించారు. వెంటనే పనులను ప్రారంభించి, బోనాలు పండుగ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ దాతృత్వం పట్ల ఆలయం కార్యనిర్వహణాధికారి, నిర్వాహకులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# బి.సి. కులానికి చెందిన "లా పూర్తి చేసిన విద్యార్థులకు ఉచిత శిక్షణకోసం దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు ఈనెల 4వ తేదివరకు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "లా" పూర్తి చేసిన విద్యా ర్థులకు (3)సంవత్సరముల ఉచిత శిక్షణ ఇచ్చేందుకుగాను హైదరాబాద్ జిల్లాకు చెందిన బి.సి. కులంనకు చెందిన అర్హులైన అభ్యర్థులు 2024-25 సంవ్తత్సరమునకుగాను దరఖాస్తులను సమర్పించేందుకు ఈనెల 4వ తేది చివరి గడువు, అర్హులైన అభ్యర్థులు తక్షణమే తమ దరఖాస్తులను సమర్పించవల్సిందిగా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణను పొందేందుకుగాను అభ్యర్థులు యూనిఎ ర్సిటీ గ్రాంట్ కమీషన్‌చే గుర్తింపబడిన విద్యా సంస్థనుంచి "లా" కోర్సులో ఉత్తీర్ణత కలిగి ఉండవలెనని,వయో పరిమితి 01వ తేది జూలై,2024 నాటికి 23 సంవత్సరములు నిండి 35 సంవత్సరంలోపు ఉండాలని,తండ్రి/సంరక్షకుని వార్షిక ఆదాయం రూ.2,00,000లకు మించరాద న్నారు. అభ్యర్థులుగాని, వారి కుటుంబంలో ఏవరైనాగాని గతంలో ఈ ఉచిత శిక్షణ పొంది ఉండరా దని(డిక్లరేషన్‌ను జతచేయవలెను), బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలని, బి.సి. "ఏ" (1),బి.సి.బి (2),బి.సి. డి (1) మొత్తం(04) అభ్యర్థులు నియమితులౌతారని ఆయన చెప్పారు. కావున అర్హులైన బి.సి. కులంనకు చెందిన అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఉప సంచాలకులు,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, 4వ అంతస్థు,స్ఫూర్తీ భవన్, లక్డీకాపూల్ ,హైదరాబాద్ అనే చిరునామాకు ఈనెల 4వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాల తోపాటు పాస్ పోర్ట్ సైజు ఫోటో,కులం,ఆదాయ ధృవీకరణ పత్రంతోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వంచే జారీ చేయబడిన సర్టిఫికేట్లు జిరాక్స్ ప్రతులను జతచేసి తమ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

# ఆల్వాల్ చిరు వ్యాపారుల ఆధ్వర్యంలో ఎమ్ఎల్ఏ మర్రి దిష్టి బొమ్మ దహనం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లోని ఓల్డ్ అల్వాల్ చౌరస్తా ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర దిష్టిబొమ్మను వ్యాపారులు దగ్ధం చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలువురి చిరు వ్యాపారస్తులకు విరుద్ధంగా రోడ్డు వెడల్పు కార్యక్రమం , వ్యాపారస్తులకు వారి జీవనము కొనసాగించ దానికి విరుద్ధంగా పొట్ట కొట్టే విధంగా ఎమ్మెల్యేమర్రి రాజ శేఖర్ రెడ్డి నడుచుకుంటున్నారని వ్యాపారస్తులు కలసి ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో చౌరస్తాలో గల వ్యాపారస్తులు అంజయ్య గౌడ్ బాబురావు, వేణు గౌడ్, విష్ణు, శ్రీనివాస్, భరత్ ,భాను , ఆనంద్, రాజు, సాయిరాం మొదలగు వారు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ కోర్ట్ ప్రాంగణంలో ఏటిఎం కోసం కోర్ట్ 1వ అదనపు ప్రధాన న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి వినతిపత్రం అందించిన న్యాయవాదులు భాస్కర్, బాలశంకర్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కోర్టు ప్రాంగణంలో ఏటిఎం కేంద్రం కోసం భూమిని కేటాయించమని అభ్యర్తిస్తూ న్యాయవాదులు ఏ.ఎస్. భాస్కర్ గిరి మరియు పిట్ల భాస్కర్ గిరి మరిము పిట్ల బాల శంకర్ వినతి పత్రాన్ని సికింద్రాబాద్ కోర్టు 1వ అదనపు ప్రధాన న్యాయమూర్తి మరియు సికింద్రాబాద్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. వసంత్ కుమార్ కు అందజేశారు. కోర్టుకి వచ్చే న్యాయవాదులు, క్లయింట్‌లు, మహిళలకు, సీనియర్ సిటిజన్లకు అనుకూలమైన బ్యాంకింగ్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, కోర్టు ఫీజు, బెయిల్ కోసం కట్టే బెయిల్ బాండ్‌ల కొరకు నగదు డ్రా చేయడానికి చాలా దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులు అందించిన లేఖకు జవాబుగా న్యాయమూర్తి మరియు అధ్యక్షుడు సానుకూలంగా స్పందించారని తెలిపారు.



# జీవిత స్పందనే మాటల చెట్టు కవిత్వం : గడ్డం సులోచన



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : మాటల చె ట్టు -కవిత్వం రచన గడ్డం సులోచన రచించారు.43కవితలు ఈ రచనలో ఉన్నాయి.78పేజీల పుస్తకం ఇది.నీవు నా హృదయపు తోటలో ప్రేమ మొలక(పేజీ 78) అంటుంది మిథునం కవితలో కవయిత్రి.నా బ్రతుకు చిత్రంపై మాయను తొలగించు..మస్తిష్క మథనంలో గరళాన్ని హరించు-అని తాత్తికత తెల్పుతుంది(పే70).మాటే మనిషి మనిసే మాట-అంటుంది కవయిత్రి(పే61)నాలా అతి సాధారణంగా ఉండలేవా? నాకోసం వాస్తవంలోకి రాలేవా?-అంటుంది సులోచన(పే54).ప్రభూ నన్ను నడిపించు.ఊపిరి నుండి ఊపిరి ఆగేదాక.నన్ను నేను తెలుసుకోవాలి(పే39)జీవితపరమ సత్యాన్ని తెలుపుతుంది ఈ కవయిత్రి. ప్రశాంతంగా నాలో నేను ఉండాలని ఆర్తి(పే22).బ్రతుకంతా శ్రమిస్తూ,బంధాలను ప్రేమిస్తూ ప్రేమను పంచిన అమ్మను తలుస్తుంది ఈ కవయిత్రి . ప్రతి పేజీలో బోల్డంత కవిత్వాన్ని నింపింది కవయిత్రి గడ్డం సులోచన!

## రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డిని కలిసిన టి.వి.ఆర్.ఓ.స్.జాక్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన కమిటీ చైర్మన్ గోల్కొండ సతీష్,,ఉద్యోగుల గ్రీవెన్స్ కమిటీ సభ్యుల ప్రతినిధి బృందం మంగళవారం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డిని మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, తమ న్యాయమైన డిమాండ్లకు సంబంధించిన మెమోరాండంను అందజేశారు. అనంతరం జాక్ చైర్మన్ గోల్కొండ సతీష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వి.ఆర్.ఓ.లపై కక్ష్యగట్టీ, ఏవిధంగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను నాశనం చేసిందో వైస్ చైర్మన్‌కు ఆయన క్లుప్తంగా వివరించారు. రాష్ట్రంలో ఏ ఇతర ఉద్యోగులకు జరగని నష్టం వి.ఆర్.ఓ.లకు జరిగిందని, భారత రాజ్యాంగ హక్కులకు విరుద్ధంగా లాటరీ పద్ధతిద్వారా రాత్రికి రాత్రే ఆర్డర్లు ఇచ్చి, కలెక్టర్లను,ఆర్డీవోలను,డి.ఆర్.ఓ.లను,తహసిల్దార్లతో పాటు పోలీసులను తమ ఇండ్లకు పంపించి,బెదిరింపులకు గురిచేసి,బలవంతంగా కార్లలో ఏక్కించుకునిపోయి,వి.ఆర్.ఓ.లను ఇతర శాఖల్లో పంపారని,ఇతర శాఖల్లో విధులు నిర్వహిస్తున్న వి.ఆర్.ఓ.లు మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. కొంత మంది వి.ఆర్.ఓ.లకు గత రెండు సంవత్సరాలనుంచి జీతాలుకూడా రావడంలేదని, చాలా మంది ప్రభుత్వేతర శాఖల్లోకి పంపారని,దానివల్లవారు తమ మానిటరి బెనిఫిట్స్‌ను కోల్పొతున్నారని ఆయన వివరించారు. వి.ఆర్.ఓ.లందరిని తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవడం ద్వారానే తమ సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని,వి.ఆర్.ఓ.లను వివిధ క్యాడర్లలో ఇతర శాఖల్లోకి పంపడంద్వారా ఉద్యోగుల సర్వీస్‌కు సంబంధించిన సమస్యలు తెలెత్తుతున్నాయని,సీనియారిటీ అంశం,ప్రమోషన్ అంశం,అక్కడున్న శాఖలో ఖాళీ లేక వి.ఆర్.ఓ.లు తీవ్ర అవమానాలకు గురిఅవుతున్నారని ఆయన చెప్పారు. రెవెన్యూ పరిపాలనా వ్యవస్థలో గ్రామ రెవెన్యూ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని, గ్రామ రెవెన్యూ అధికారులు 49 రకాల అధికార విధులను నిర్వహిస్తుండేవారని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల ధ1ఋవీకరణ పత్రాలు, సమీకృత గ్రామీణ లేక్కలు,రెవెన్యూ పరిపాలన, సర్వే నిర్వహణ, పోలీసు విధులు, ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు,విపత్కర పరిస్థితుల్లో ప్రజల క్షేమంకోసం ప్రాణాలనుసైతం లెక్క చేయకుండా విధుల నిర్వహణ,వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంచుకునే ఆశయంతో రెవెన్యూ శాఖలో గ్రామ రెవెన్యూ అధికారులు తమ గురుతర బాధ్యతలను నిర్వర్తించడంలోను,పాలనా సామర్థ్యాలను నిర్వహణ సామర్థ్యాలను నిండి ఉన్న వ్యవస్థను రద్దు ,రాష్ట్రానికి,రాష్ట్ర అభివృద్ధికి ఎంతో నష్టం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో సుమారు 70శాతం ప్రజలు భూమిమీదే అధారపడి జీవిస్తున్నారని,భూ సమస్యలు కో కొల్లలుగా పెరిగిపోయావని, ఈ సమస్యలు పరిష్కారంలో గ్రామ రెవెన్యూ అధికారులు నిర్వహించే పాత్ర ఎంతో కీలకమైందని, గ్రామ లేక్కలమీద ఏక్కువగా ప్రభుత్వం ఆధారపడి ఉన్నదని ఆయన తెలిపారు. గ్రామ రెవెన్యూ వ్యసవ్థను మరలా తీసుకురావడంలో రద్దయిన వి.ఆర్.ఓ.ల ఆపారమైన అనుభం ప్రజా పాలనలో అనుభవం ఉన్నటువంటి గ్రామ రెవెన్యూ అధికారులను సరి సమానమైన హోదాతో సక్రమమైన సమచారంతో గ్రామ సుపరిపాలన చేయవచ్చుఅని ఆయన వివరించారు. వి.ఆర్.ఓ.ల రద్దు చట్టానిన వ్యతిరేకిస్తూ హైకోర్టులో డబ్ల్యు.పి. నెం.31725/2022ద్వారా కేసు వేసి హైకోర్టునుంచి స్టే కూడ తీసుకోవడం జరిగిందని ఆయన ప్రత్యేకంగా వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డికి వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన రాష్టంలో ప్రజా సంక్షేమంను దృష్టిలో ఉంచుకుని పరిపాలన వ్యవస్థలో ఆనే మార్పులు జరిగాయని, జమీందారి,జాగీర్దారీ,ఇనాందారీ వ్యవస్థలు రద్దు చేయబడి, భూమి దున్నే రైతులకు రైత్వారీ పట్టాలు ఇవ్వబడ్డాయని ఆయన గుర్తు చేశారు. 1973 వ్యవసాయ భూ గరిష్ట పరిమితి చట్టంద్వారా పెద్ద పెద్ద భూస్వాములనుంచి భూములను స్వాధీనం చేసుకోబడిన మిగులు వ్యవసాయ భూమిని,అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామ పరిపాలనా వ్యవ స్థలోకూడ ఆనేక మార్పులు చేయడం జరిగిందని, తెలంగాణలో ఉన్న వతన్‌దారీ వ్యవస్థ అనగా పటేలు,పట్వారీ విధానం, అటులనే ఆంధ్ర ప్రాంతంలో గ్రామాధికారుల వ్యవస్థ అనగా కరణం,మునసబు విధానం రద్దు చేయబడిందన్నారు. 1992నుంచి ఒక రెవెన్యూ గ్రామానికిగాని, రెండు,మూడు రెవెన్యూ గ్రామాల సముదాయంకుగాని గ్రామ పరిపాలన అధికారిని అప్పటి ఉమ్మది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. 1-1-2002నుంచి ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ స్థాయిలో రెవెన్యూ పంచాయతీ వ్యవస్థలను సమీకృతంచేసిప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శిని ఏర్పాటు చేయసిందని ఆయన గుర్తు చేశారు. ఆ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ఆస్తులు,భూ రికార్డులు ప్రజలకు అనునిత్యం ఉపయోగపడే అన్ని రకాల ధృవీకరణ పత్రాల విషయంలో పరిపాలన విఫలమైనందున ప్రభుత్వ భూ రికార్డులన్ని అస్తవ్యస్తమైన విషయాన్ని అప్పటి ప్రభుత్వం గుర్తించిందని గోల్కొండ సతీష్ తెలిపారు. తదనంతరం గ్రామ స్థాయిలో రెవెన్యూ పరిపాలనను మిరింత బలోపేతం చేయుటకై స్టడీ కమిటీని ఏర్పాటుచేసి,గ్రామ రెవెన్యూ వ్యవస్థ రూపకల్పనకోసం ఇతర రాష్ట్రాలకు పర్యటించి,ఆ రాష్ట్రాల్లో ఉన్న గ్రామ పరిపాలన ను ఆధారంగా అప్పడుఉ ఉన్న ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంవారు 8-2-2007 నుంచి ప్రత్యేకంగా రెవెన్యూ విధులు నిర్వర్తించుటకై గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు శ్రీకారంచుట్టిందని ఆయన పేర్కొన్నారు. సుమారు 75 సంవత్సరాల క్రిందట ఆంధ్ర,తెలంగాణల్లో సర్వే సెటిల్‌మెంట్ చేయడం జరిగిందని, సర్వే డిపార్టుమెంట్‌వారు అన్ని గ్రామాలను సర్వే చేసి,గ్రామ సరిహద్దులు నిర్దిష్టంగా నిర్ణయించి,గ్రామ ప్లానులనుకూడ తయారు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఆ విధంగా నిర్ణయించిన గ్రామాలను రెవెన్యూ గ్రామాలంటారని, రెవెన్యూ శాఖకోసం వివరించడం జరిగిందని, ఆ తర్వాత ఆ గ్రామంలోని భూములన్నింటిని సర్వేచేసి,ప్రతి ఫీల్డ్ విస్తీర్ణాన్ని నిర్ధారించి,ఫీల్డ్ ప్లానులు తయారుచేసే వాటికి సర్వే నెంబర్లు ,సబ్ డివిజన్ నెంబర్లు ఇచ్చారని, ఆ విధంగా తయారుచేసిన ఫీల్డ్ ప్లానులన్నింటిని ఒక పుస్తకంగా ప్రింటు చేసి అన్ని గ్రామాలకు సరఫరా చేసినారని ఆయన తెలిపారు. వీటిని ఆంధ్ర ప్రాంతంలో ఫీల్డ్ మెజర్‌మెంట్ పుస్తకమని, తెలంగాణ ప్రాంతంలో టిప్పన్ అని అంటారని ఆయన గుర్తు చేశారు. సర్వే పూర్తి అయిన తర్వాత సెటిల్‌మెంట్ చేయడం జరిగిందని,దీని ప్రకారం గ్రామంలోని అన్ని భూములను వర్గీకరించి, నీటి వనరులను బట్టి భూమి సారమును బట్టి, భూమి క్లాసు, తరం నిర్ణయించి, దాని ఆధారంగా మెట్ట భుములకు మెట్ట శిస్తు,మాగాణి భూములకు మాగాణి శిస్తును నిర్ధారించడం జరిగిందని ఆయన చెప్పారు. ఎంతో ప్రతిష్టగల రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంఛిన్నాభిననం చేయడంవల్ల,ఆనేక మంది రైతులు,ప్రజలు అత్యంత విలువలతో కూడుకున్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంఆలకు గురి అయి ధరణి అనే ఒక వెబ్‌సైట్ తప్పిదాలవల్ల నేడు ఎంతో మంది రైతులు ఇబ్బందులకు గురిఅవుతు న్నారని,వారి సమస్యలు ఏలా పరిష్కరించుకోవాలో వారికి అర్థంకాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన వైస్ చైర్మన్‌కు క్లుప్తంగా వివరించారు. ధరణి వెబ్‌సైట్‌ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాలనను చిన్నాభిననంచేసి,రెవెన్యూ ఉద్యోగుల మద్య,ప్రజలమధ్య విరోధాలు పెరిగేవిధంగా గత ప్రభుత్వ పాలకులు కుట్ర చేశారన్నారు. దరిద్రమైన ధరణి వల్ల ఒక తహసిల్దార్‌ను చరిత్రలో దేశంలో ఏక్కడలేని విధంగా కాల్చి చంపబడిందని గోల్కొండ సతీష్ ప్రత్యేకంగా వి.ఆర్.ఓ. వ్యవస్థ రద్దువల్ల చోటుచేసుకున్న సమస్యలు,వి.ఆర్.ఓ.లు ఇతర శాఖల్లో ఏదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రత్యేకంగా ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డికి వివరించారు. అనంతరం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి వెంటనే స్పందించి, తనకు గత ప్రభుత్వం వి.ఆర్.ఓ.లకు జరిగిన అన్యాయంపైన తనకు పూర్తి అవగాహన ఉందని, గ్రామ రెవెన్యూ వ్యవస్థే ఎంతో అవసరమని,అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలంటే గ్రామ రెవెన్యూ వ్యవస్థ ఎంతో అవసరమని,త్వరలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి పూర్తి వివరాలు వివరంచి తగిన నిర్ణయం తీసుకుంటామని వి.ఆర్.ఓ. జాక్ ప్రతినిధులకు తగిన హామీ ఇచ్చారు. కమీషన్ వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డినికల్సిన వారిలో జాక్ ప్రధాన కార్యదర్శి హరాలే సుధాకర్‌రావు, అదనపు జనరల్ సెక్రెటరి పల్లెపాటి నరేష్, వైస్ చైర్మన్ ప్రతిభ,చింతల మురళిలు ఉన్నారు.

## దశాబ్ది బోనాల ఉత్సవాల ఏర్పాట్లకు శరవేగంగా పనులు పూర్తి కావస్తున్నాయి - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ఆస్థిత్వానికి,సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ఏర్పాట్లు శరవేగంగా కొనసాగి,ఏర్పాట్ల పనులు పూర్తి కావస్తున్నాయని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జూలై,7వ తేదినుంచి ప్రారంభం అయ్యే ఆషాడ మాసం జాతర బోనాల ఉత్సవాలకు వివిధ శాఖల అధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని ఆయన చెప్పారు. జూలై,7వ తేదిన గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ప్రతి ఏటా లంగర్‌హౌజ్ చౌరస్తానుంచి తొట్టెల ఊరేగింపు,ఘటాల ఊరేగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులచే ప్రారంభించబడుతుందని,సదు బోనాల ఏర్పాట్ల అన్ని కమిటీలు,కార్య నిర్వాహణ అధికారులుకల్సి నిర్వహించడం జరుగుతుందన్నారు. దేవాలయాలకు సంబంధించిన రంగులు వేయడం, ఆలయాల గోపురాలకు విభిన్న రంగులతో అందంగా ఆలంకరించడంవంటి పలు పనులు పూర్తి అయ్యావని ఆయన చెప్పారు. ఆర్. అండ్ బి. అధికారులద్వారా బారికేడ్ల ఏర్పాట్లు, ఆలాగే దేవాలయంలో సి.సి. కెమెరాల ఏర్పాటు,విద్యుత్ దీపాలంకరణచేయడంవంటి పనులు పూర్తి కావస్తున్నాయన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలకోసం బోనాల పండుగ నిమిత్తం ఇవ్వవల్సిన చెక్కుల పంపిణీకి ఏర్పాట్లు సిద్దం చేయడం జరిగిందని, ఒకటి,రెండు రోజుల్లో చెక్కుల పంపిణీ కార్యక్రమంను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇతర దేవాలయాలవద్ద భద్రత,పార్కింగ్,విద్యుత్,బారికేడ్లు,తాగునీరు,టాయిలెట్స్‌ల ఏర్పాట్లు పనులుకూడ శరవేగంగా కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయాలవద్ద భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖద్వారా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

## కర్ణాటకలోని గుర్మిట్కల్‌లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను సత్కరించిన స్థానిక మజ్లీస్ పార్టీ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకర్ణాటక రాష్ట్రంలోని గుర్మిట్కల్ గ్రామంలో మజ్లీస్ పార్టీని మరింత అభివృద్ధి పరిచడంలో స్థానిక మజ్లీస్ పార్టీ నేతలు చేస్తున్న కృషిని గుర్తించిన,పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలమేరకు కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మంగళవారం గుర్మిట్కల్ గ్రామాన్ని,నగరానికి చెందిన పాత బస్తీ కార్పొరేటర్ మహ్మద్ సలీమ్‌తోకల్సి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అక్కడి పార్టీ ప్రతినిధులతోకల్సి పార్టీ తరపున గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పార్టీ పటిష్టత గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుర్మిట్కల్ గ్రామ సర్పంచ్ మహ్మద్ ఖాసీం సాబ్ ప్రత్యేకంగా ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను,కార్పొరేటర్ మహ్మద్ సలీంలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్వాన్ ఏమ్మెల్యే ప్రత్యేకంగా నారాయణపేట్ మున్సిపల్ కార్పొరేటర్ తఖీ చంద్ పీర్‌తో ప్రత్యేకంగా పార్టీ సమావేశం ఏర్పాటు చేసి,నారాయణపేట్‌లో పార్టీని మరింత పటిష్టం చేయాలని ఆయన సూచించారు. అనంతరం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా గుర్మిట్కల్ గ్రామంలోగల హజ్రత్ సయ్యద్ షా మథ్‌వాలే హుస్సేనీ దర్గాను సందర్శించి, అక్కడి దర్గాలో పూల చద్దార్‌ను సమర్పించి,ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్మిట్కల్ గ్రామం మజ్లీస్ పార్టీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనస్థలి కాలనీల అభివృద్ధికి కృషి చేయండి : కాలనీల వాసులతో కలిసి జోనల్ కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్ రాగుల

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని కాలనీల అభివ ద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని అందు కు తగినవిధంగా నిధులు మంజూరు చేయించాలని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జోనల్ కమీషనర్‌ను కోరారు. ఈ మేరకు కాలనీ ప్రతినిధులతో కలిసి ఆయన జోనల్ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ ప్రతినిధి హరి, నాగార్జున కాలనీ ప్రతినిధి మోహన్‌రెడ్డి, వెంకటరమణ కాలనీ నవీన్, మల్కాజ్‌నగర్ కాలనీ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

